5

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదిలాబాద్

శనివారం | సెప్టెంబర్ 09, 2023 | www.navatelangana.com

జిల్లా వైద్యాధికారిగా తుకారాం బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా వైద్యాధికారిగా తుకారం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లో డిహెచ్‌గా పనిచేస్తున్న ఆయన జిల్లా వైద్యాధికారిగా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. జిల్లా వైద్య అధికారిగా ఉన్న రామకృష్ణ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. ఆయన స్థానంలో తుకారాం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన వైద్యాధికారికి డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, వైద్యులు సీతారాం, సత్యనారాయణ, తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్ష ఉపాధ్యక్షులు ఇస్లావత్ శ్యాంలాల్, రాథోడ్ ఉత్తమ్ శుభాకాంక్షలు తెలిపారు.



జడ్పీ చైర్మెన్, ఎమ్మెల్యేకు సన్మానం

నవతెలంగాణ-నార్నూర్

జడ్పీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కును నాగల్‌కొండ ఎంపిటిసి బాదావత్ కళావతి ఉత్తంతో పాటు గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. నాగల్‌కొండ నుంచి మాన్యాపూర్ వరకు రూ.2కోట్ల40 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి, జగదాంబదేవి సేవాలాల్ మహారాజ్ మందిరానికి రూ.50లక్షలు నిధులు మంజూరు చేసినట్లు ఎంపిటిసి పేర్కొన్నారు. సన్మాన కార్యక్రమంలో మాన్యాపూర్ సర్పంచ్ రాథోడ్ సావిందర్, మాజీ ఎంపిపి రూప్‌దేవ్, గ్రామస్తులు జాదవ్ దత్త, జాదవ్ రమేష్, రాథోడ్ జితేందర్, జాదవ్ గుణవంత్‌రావ్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



పోస్టులు తక్కువ..పోటీ ఎక్కువ..!

- ఉపాధ్యాయుల నియామకానికి పచ్చజెండా
- డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన విద్యాశాఖ
- ఉమ్మడి జిల్లాలో 792పోస్టుల భర్తీకి ఆమోదం
- సుమారు 30వేల మంది పోటీ పడే అవకాశం

సర్కారు బడుల్లో ఉపాధ్యాయుల నియామకానికి ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. తాజాగా జిల్లాల వారీగా ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేసేందుకు ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రభుత్వ ఉద్యోగం కోసం ఏండ్లుగా ఎదురుచూసిన నిరుద్యోగుల్లో తాజా ప్రభుత్వ ప్రకటన ఆశలు చిగురింపజేస్తున్నాయి. ఇది వరకు ఉమ్మడి జిల్లా వారీగా పోస్టులు భర్తీ చేసిన ప్రభుత్వం తాజాగా కొత్త జిల్లాల వారీగా జిల్లా నియామక కమిటీ(డీఎస్సీ) ద్వారా పోస్టులు భర్తీ చేయాలని నిర్ణయించింది. ఉమ్మడి జిల్లాలో 792 పోస్టులు భర్తీ కానుండగా.. ఇందులో ఎస్జీటీ పోస్టులే అధికంగా ఉన్నాయి. తర్వాతి స్థానంలో స్కూల్ అసిస్టెంట్లు, భాషాపండితులు ఉండగా పీఈటీ పోస్టులు కేవలం 11 మాత్రమే ఉండటం గమనార్హం. సుమారు ఐదేండ్ల తర్వాత డీఎస్సీ నోటిఫికేషన్ రావడంతో నిరుద్యోగుల్లో హర్షం వ్యక్తమవుతున్నా.. సర్కారు బడుల్లో ఖాళీగా ఉన్న పోస్టుల కంటే భర్తీ అయ్యేవి చాలా తక్కువగా ఉండటంతో నిరుత్సాహమూ వ్యక్తమవుతోంది.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వం ఐదేండ్ల విరామం తర్వాత ఉపాధ్యాయుల నియామకాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సర్కారు బడుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేసేందుకు అధికారికంగా నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 20వ తేదీ నుంచి అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు నిర్ణయించింది. ఈ నియామకాలకు కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(సీబీఎస్‌టీ) ద్వారా ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహించనుంది. పరీక్ష కేంద్రాల వివరాలు కూడా వెల్లడించింది. మరోపక్క ఇది వరకు 2018లో టీఆర్‌టీ ద్వారా ఉమ్మడి జిల్లా వారీగా పోస్టులను భర్తీ చేసింది. ఈ సమయంలో జిల్లా విద్యాశాఖ అధికారులు ఉమ్మడి జిల్లాలో 1583 పోస్టులు గుర్తించగా.. ప్రభుత్వం 1283 పోస్టులు మాత్రమే భర్తీ చేసింది. ఇంకా సుమారు 250పోస్టుల వరకు అభ్యర్థులు లేకపోవడంతో ఖాళీగా ఉండిపోయాయి. ఇదిలా ఉండగా ఈ సారి కొత్త జిల్లాల వారీగానే పోస్టులను భర్తీ చేయాలని సంకల్పించింది. తాజాగా ఉమ్మడి జిల్లాలో 792 పోస్టులు కేటాయించగా.. స్కూల్ అసిస్టెంట్లు 155 పోస్టులు, భాషా పండితులు 57, వ్యాయామ ఉపాధ్యాయులు 11, ఎస్జీటీ పోస్టులు 569 భర్తీ కానున్నాయి.

పోస్టులు తక్కువ..పోటీ అధికం..!

ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వం అనుమతించిన పోస్టులు తక్కువగా ఉండటం.. వీటిని దక్కించుకునేందుకు వేలాది మంది నిరుద్యోగులు పోటీ పడనున్నారు. ప్రస్తుతం 792 పోస్టులు మాత్రమే భర్తీ కానుండగా వీటి కోసం సుమారు 30వేల మంది అభ్యర్థులు ఎదురుచూస్తున్నట్లు విద్యాశాఖవర్గాలు చెబుతున్నాయి. ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) రాసి అర్హత సాధించిన అనేక మంది నిరుద్యోగ అభ్యర్థులు డీఎస్సీ కోసం వేచిచూస్తున్నారు. ప్రభుత్వం అనుమతించిన పోస్టుల ప్రకారం లెక్కిస్తే ఒక్కో పోస్టుకు 40మంది వరకు పోటీ పడనున్నట్లు తెలుస్తోంది. కొందరు అభ్యర్థులు కొన్నేండ్ల క్రితమే టెట్ రాయడంతో పాటు ఇది వరకు డీఎస్సీ, టీఆర్‌టీ పరీక్ష రాసిన వారు కూడా ఉన్నారు. వారంతా మళ్లీ తాజా డీఎస్సీ రాసేందుకు సిద్ధమవుతున్నారు. అనేక మంది అభ్యర్థులు అన్ని అర్హతలు సాధించి ఏండ్లుగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతూ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ తాజా ప్రకటన వీరికి సానుకూలంగా మారనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

జిల్లాల వారీగా భర్తీ కానున్న పోస్టుల వివరాలు					
జిల్లా	ఎస్ఏ	ఎల్‌పీలు	పీఈటీ	ఎస్జీటీ	మొత్తం
ఆదిలాబాద్	54	13	02	206	275
నిర్మల్	16	04	04	91	115
కుమురంభీం	49	24	02	214	289
మంచిర్యాల	36	16	03	58	113



బడుల్లో కొరత తీరేనా..?

ఉమ్మడి జిల్లాలోని సర్కారు బడుల్లో ఏండ్లుగా బోధకుల కొరత వేధించడంతో అందులో చదివే పేద విద్యార్థులు నష్టపోవాల్సి వస్తోంది. ప్రభుత్వం ఖాళీలను భర్తీ చేయకపోవడం మూలంగా సర్కారు చదువులు అస్తవ్యస్తంగా మారుతున్నాయి. ఇప్పుడు కూడా రాష్ట్రంలోని సర్కారు బడుల్లో సుమారు 22వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండగా ప్రభుత్వం కేవలం 5089పోస్టుల భర్తీకి మాత్రమే అనుమతించింది. మరోపక్క తాజాగా చేపడుతున్న బదిలీలు, పదోన్నతుల ప్రక్రియలో రాష్ట్రంలో మరో 9వేల పోస్టులు ఖాళీ కానున్నాయి. దీంతో సర్కారు బడుల్లో ఉపాధ్యాయుల ఖాళీలు అధికంగా ఉండగా.. ప్రభుత్వం అరకొర పోస్టులు మాత్రమే భర్తీ చేస్తుండటంతో నిరుద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. తాజా పోస్టుల భర్తీతో జిల్లాల వారీగా సర్కారు బడులకు కొంత మేలు జరుగుతున్నా.. పూర్తిస్థాయిలో బోధకుల కొరత తీరేలా కనిపించడం లేదనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించి సమ్మె విరమించేలా చూడాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అల్లూరి లోకేష్, లింగయ్య కోరారు. కార్మికులు చేస్తున్న సమ్మెలో భాగంగా ఎనిమిదవ రోజు కలెక్టరేట్ నుండి ర్యాలీగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం అందజేశారు. అనంతరం జడ్పిటిసి, బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగీరథ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమ్మె విరమించేలా చేయాలని కోరారు. జడ్పిటిసి మాట్లాడుతూ కార్మికుల సమస్యలు త్వరలోనే పరిష్కారమవుతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎవరెస్టు కంపెనీ కార్మికులు ప్రేమదాస్, రాజు, గోకుల్, గౌతం, ప్రకాష్, వినోద్, యోగి, బాలేష్, లింగయ్య, వెంకటేష్, హరీష్, సందీప్, అంజి, ప్రవీణ్, దయానంద్, జైపాల్, సురేష్, భాస్కర్, గౌతం, బిట్టు, రవి, వేణు, కుమార్, చందు పాల్గొన్నారు.

11వ వేజ్‌బోర్డు ఏరియర్స్ ఒకే దఫాలో చెల్లించాలి

రెబ్బెన: 11వ వేజ్‌బోర్డు ఏరియర్స్ డబ్బులు మొత్తాన్ని ఒకే దఫాలో చెల్లించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, సీపీఐ మండల కార్యదర్శి దుర్గం రవీందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం గోలేటిలోని జీఎం కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి చరిత్రలో మొదటి వేజ్‌బోర్డు నుండి 10వ వేజ్‌బోర్డు ఏరియర్స్ వరకు మొత్తాన్ని కార్మికులకు ఇచ్చిన తర్వాతనే కోలిండియా కార్మికులకు ఇచ్చేవారని తెలిపారు. దాన్ని నేడు కోలిండియాలో 11వ వేజ్‌బోర్డు ఏరియర్స్ మొట్టమొదటిసారిగా సింగరేణి యాజమాన్యం కంటే ముందే చెల్లించారని పేర్కొన్నారు. సింగరేణి కార్మికులకు మాత్రం ఏరియర్స్ చెల్లించే తేదీని ప్రకటించకుండా యాజమాన్యం కాలయాపన చేస్తుందన్నారు. కార్మికులకు రావాల్సిన ఏరియర్స్, లాభాల్లో వాటా 35 శాతం కలిపి చెల్లించడం ద్వారా కార్మికులకు మొత్తం ఉపయోగపడే అవకాశముందన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాల్లో 35 శాతం వాటాను కార్మికులకు వెంటనే చెల్లించాలన్నారు. ఇంకమ్‌ట్యాక్స్ యాజమాన్యమే చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇతర సంస్థల నుండి రావాల్సిన రూ.29 కోట్ల బకాయిల నుండి రూ.3వేల కోట్లు కార్మికులకు ఇవ్వాలేరా అని ప్రశ్నించారు. బొగ్గు బండల క్రింద ప్రాణాలను ఫణంగా పెట్టి లాభాలు తెచ్చిన ఉద్యోగులను ఇబ్బందికి గురిచేస్తున్నారని, సీఎం కేసీఆర్ ఎందుకు మౌనంగా ఉంటున్నారని, కార్మికులపై ప్రేమ ఉంటే ఒకేసారి ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు బయ్య మొగిళి, బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు మీస చంద్రశేఖర్, జూపాక రాజేష్, జె కిరణ్‌బాబు, దివాకర్, మారం శ్రీనివాస్, శేషు, పుట్ట అంజన్న, ఎండీ షెకీల్, రాంకిశన్, శ్రీనివాస్, శంకర్, దేవయ్య, జంగు, భీమయ్య, కృష్ణ, సీపీఐ నాయకులు కస్తూరి రవికుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పూదరి సాయి, మండల కార్యదర్శి బాలునాయక్ పాల్గొన్నారు.

ముత్యంపేటలో షీటీం అవగాహన



కౌటాల : మండలంలోని ముత్యంపేట గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం షీ టీం సభ్యులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు, మహిళలు, బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాల నుండి ఎలా రక్షించుకోవాలో తెలియజేశారు. రక్షణ, ఆత్మస్థైర్యం తదితరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రమాదేవి, సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో నా భూమి నా దేశం



పెంచికల్‌పేట్ : మండలంలోని ఎల్లూరు గ్రామంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు ఆధ్వర్యంలో శుక్రవారం నా భూమి నా దేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రతి ఇంటి నుండి మట్టిని సేకరించి ఆజాదిక అమృత్ మహోత్సవం సందర్భంగా అమృతవన నిర్మాణం కోసం వినియోగించడం జరుగుతుందన్నారు. అంతకుముందు ఎల్లూరు గ్రామంలో గల ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి పౌరుడు తన ఇంటి నుండి పిరికెడు మట్టిని తరలించే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు జునుగరి మధూకర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, జిల్లా కోశాధికారి అరుణ్, బీజేపీ నాయకులు రాజేశ్వర్, నాగేష్, లహన్‌రాజ్, అశోక్, శ్రీకాంత్, సంతోష్, కాంతారావు, భీమయ్య, శ్రీనివాస్, నానయ్య పాల్గొన్నారు.

బీజేపీ టికెట్‌కు బొప్ప సతీష్ దరఖాస్తు

హాజీపూర్: మంచిర్యాల నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే టికెట్ కోసం లక్షెట్టిపేట్‌కు చెందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన బొప్ప సతీష్ దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేఏసీ కన్వీనర్‌గా ఎన్నో కేసులు ఎదుర్కొన్నానని, లక్షెట్టిపేట్ డిగ్రీ కాలేజీ కోసం పోరాటం చేశానని పేర్కొన్నారు. అధిష్టానం టికెట్ కేటాయిస్తే నియోజకవర్గంలో బీసీల మద్దతుతో గెలిచే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.

అసిఫాబాద్ టికెట్ ఆదివాసులకే కేటాయించాలి



నవతెలంగాణ-కెరమెరి

ప్రధాన రాజకీయ పార్టీలు ఆసిఫాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ ఆదివాసులకే కేటాయించాలని ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు మడావి భరత్ భూషణ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీలు ఆదివాసీ అభ్యర్థులకే ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలన్నారు. ఆదివాసులకు కాకుండా ఇతర గిరిజన వర్గానికి సంబంధించిన నాయకులకు ఎమ్మెల్యేల టికెట్లు కేటాయించినట్లయితే ప్రచారాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు, ఆదివాసుల ఖిల్లా అయిన జిల్లాలో ఆసిఫాబాద్ నియోజకవర్గాన్ని గిరిజనులకు కేటాయించడంతో ఈ స్థానంలో ఆదివాసీ అభ్యర్థులను పోటీలో ఉంచాలన్నారు. ఆదివాసులకు కాకుండా ఎమ్మెల్యే టికెట్ ఇతరులకు కేటాయించి ఆదివాసుల మనోభావాలను దెబ్బతీసినట్లయితే సహించేది లేదన్నారు. ఆయన వెంట ఆదివాసీ సంఘ నాయకులు, సిడాం ధర్ము, సెడ్మకి తుకారాం, రాయి సెంటర్ సార్మేడిలు ముతా ఎల్లయ్య, వివిధ గ్రామ పటేళ్లు, తుంరం జంగు, కినక శంకర్, మడపచి జలపతిరావు, మడపచి చిన్ను, పూసం రాము పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో బాక్సింగ్ పోటీలు



నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం చింతగూడ జెడ్పీఎస్‌ఎస్‌లో బాక్సింగ్ జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. అండర్-14 బాలురు, అండర్-17 బాలురు, బాలికలకు ఈ పోటీలు నిర్వహించగా, 50 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఇందులో అండర్-14 నుండి 11 మంది బాలురు, అండర్-17 నుండి 12 మంది బాలురు, ఒక బాలిక ఎంపికయ్యారు. వీరు త్వరలో నిర్వహించబోయే ఉమ్మడి జిల్లా స్థాయి జోనల్ పోటీలకు ఎంపికైనట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి సాంబశివరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాక్సింగ్ అసోషియేషన్ కార్యదర్శి శేఖర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ అసోషియేషన్ టీఎస్ అధ్యక్షులు నరేందర్, మాజీ ఎంపీటీసీ నాగేందర్, జెడ్పీఎస్ఎస్ ప్రధానోపాధ్యాయులు కె. సుధాకర్, సీనియర్ బాక్సింగ్ కోచ్ ఏడుకొండలు, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ కోచ్ సాయి, పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

కనీస మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

2023-24 సంవత్సరానికి వానాకాలంలో రైతులు పండించే వివిధ పంట ఉత్పత్తులకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు రైతులు తమ పంటను విక్రయించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా మార్కెటింగ్ అధికారి గజానంద్ తెలిపారు. జిల్లా కేంద్రంలో మద్దతు ధరకు సంబంధించి వివరాలను వెల్లడిస్తూ వరి సాధారణ రకానికి 2,183 రూపాయలు, వరి గ్రేడ్ ఏ రకానికి 2,203, హైబ్రిడ్ జొన్న 3,180, సజ్జలు 2,500, రాగి 3,846, మొక్కజొన్న 2,090, కందులు 7వేలు, పెసర్లు 8,558, మినుములు 6,950, వేరుశనగ 6,377, సోయాబీన్ 4,600, నువ్వులు 8,635, పొద్దుతిరుగుడు 6,760, పత్తి మధ్య రకానికి 6,620, పత్తి గింజ పొడవు రకానికి 7,020 క్వింటాలు ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఒంటికాలుపై నిలబడి ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల నిరసన



నవతెలంగాణ-ఆసిఫాబాద్

నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులందరినీ బేషరతుగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సమ్మెలో భాగంగా 9వ రోజు ఒంటి కాలుపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కేసీఆర్ కాంట్రాక్టు కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తానని చెప్పి నేటికీ దశాబ్ద కాలం పూర్తవుతున్నా ఒక్క ఉద్యోగిని కూడా పర్మినెంట్ చేయలేదన్నారు. రాష్ట్రంలో సుమారు 16వేల మంది ఉద్యోగులు 23 సంవత్సరాలుగా పనిచేస్తూ చాలీచాలని వేతనాలు తీసుకుంటున్నారని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు వైద్యం అందిస్తూ వారి ప్రాణాలను కాపాడడంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పినట్టు నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో పనిచేస్తున్న ఉద్యోగులందర్నీ ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు దివాకర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చిరంజీవి, ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడిపెల్లి మధుకర్, నాయకులు పిహెచ్‌ఎం సధాలక్ష్మి, కౌన్సిలర్ సదానందం, డీఈవోలు సాయి, షఖీల్, శ్రీదేవి, మమత, బ్లాక్ స్థాయి అకౌంటెంట్ వెంకటేష్, కవిత, సంగీత, ఎల్‌టిలు రజిని, అనూష, సౌందర్య, సంధ్య, సరిత, సులోచన, చామంతి, జ్ఞానేశ్వరి పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి

- తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా



నవతెలంగాణ - రెబ్బెన

అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ వరలక్ష్మికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం(సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓదేలు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తమ పరిధిలో ఉన్న సమస్యలను కూడా పరిష్కరించడం లేదన్నారు. ఆగస్టు 18న మంత్రి సత్యవతి రాథోడ్ అంగన్‌వాడీ సంఘాలతో జాయింట్ సమావేశం నిర్వహించారని, అన్ని అంశాలను చర్చించి కొన్నింటిపై నిర్దిష్టమైన హామీ ఇచ్చారని తెలిపారు. ముఖ్యంగా 10 రోజుల్లో వేతనాల పెంపు ప్రకటన కూడా వస్తుందని మంత్రి హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీలకు భిన్నంగా మంత్రి ప్రకటన ఇవ్వడంతో తప్పనిసరి పరిస్థితుల్లో రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ ఉద్యోగులు వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఈ నెల 11 నుండి నిరవధిక సమ్మె చేయాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమ్మె నివారణకు చర్యలు తీసుకొని మంత్రి హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు సిద్దెంకి సత్తయ్య, ప్రాజెక్టు కార్యదర్శి రాజేశ్వరి, తిరుపతమ్మ, బాలమ్మ, శ్యామల, మల్లీశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

10న మేరు సంఘం పట్టణ సమావేశం

ఆదిలాబాద్‌టౌన్: మేరు సంఘం పట్టణ సమావేశం ఈ నెల 10న ఆదివారం బీసీ భవనంలో నిర్వహిస్తున్నామని సంఘం జిల్లా అధ్యక్షులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశంలో పట్టణ కమిటీ ఎన్నికల నిర్వహణ గురించి చర్చిస్తామన్నారు. అంతేకాకుండా ఓటర్ల నమోదు, నామినేషన్ల ప్రక్రియ, ఎన్నికల తేదీ ప్రకటన గురించి చర్చిస్తామని, మేరు కులస్తులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

హాస్టల్ కార్మికుల సమస్యలపై 18 నుండి సమ్మె



నవతెలంగాణ-ఆసిఫాబాద్

గిరిజన హాస్టల్‌లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18 నుండి సమ్మె చేయనున్నట్లు సిఐటియు జిల్లా నాయకుడు కృష్ణమాచారి తెలిపారు. కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టేకం ప్రభాకర్ అధ్యక్షతన కలెక్టర్ బోర్కడే హేమంత్‌ను కలిసి సమ్మె నోటీస్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ హాస్టల్ కార్మికులు సమస్యలతో సతమతమవుతున్నారన్నారు జీవో నెంబర్ 16ను సవరించి దానిలో డైలీవైస్ అనే పదం చేర్చాలని డిమాండ్ చేశారు. ఐదు సంవత్సరాల సర్వీస్ ఉన్నవారందరిని పర్మినెంట్ చేయాలన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పోస్టులను మంజూరు చేయాలన్నారు. కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు ఇతర సమస్యలు ఈ నెల 17లోపు పరిష్కరించాలని, లేనిచో 18నుండి నిరవధిక సమ్మె చేయనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అరిగెల కోటయ్య, వర్కర్లు పి.చంద్రమౌళి, అర్జు, టి.ఛాయ, కె.ప్రమీల పాల్గొన్నారు.

పూలే, గాంధీ విగ్రహాలకు వినతిపత్రం



నవతెలంగాణ-కెరమెరి

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మిషన్ భగీరథ కార్మికులు శుక్రవారం మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే, గాంధీ విగ్రహాలకు వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. ముందుగా తహసీల్దార్ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు మాచర్ల బుడ్డయ్య, సిఐటియు మండల కన్వీనర్ కోటికల ఆనందరావు మాట్లాడారు. కార్మికులు వారం రోజులుగా సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్నప్పటికీ యాజమాన్యాలు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు సక్రమంగా చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించి న్యాయం చేయాలని కోరారు. ఉద్యోగ భద్రత, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రమాద బీమా 50లక్షలు ఇవ్వాలన్నారు. కార్మికులకు బోనస్, యూనిఫామ్, టార్చ్‌లైట్, ప్రయాణ చార్జీల అలవెన్స్ తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వెంటనే స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్మికులు, భీమరాజు, చరణ్, రాజు, ప్రేమ్, మహేష్ పాల్గొన్నారు.

జిల్లా వైద్యాధికారికి గుండెపోటు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా వైద్యాధికారి రామకృష్ణకు శుక్రవారం క్యాంపు కార్యాలయంలో అకస్మాత్తుగా గుండెపోటు వచ్చింది. అందుబాటులో ఉన్న రషీద్‌ఖాన్‌తో గుండెలో నొప్పి వస్తుందని చెప్పడంతో వెంటనే అప్రమత్తమై ఆయనను మంచిర్యాల టచ్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి స్టంట్ వేయాలని చెప్పడంతో పాటు ఆపరేషన్ చేసి స్టంట్ వేయడంతో ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. వైద్యాధికారి ప్రాణాపాయం నుండి బయటపడడంతో సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. శుక్రవారం ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించాల్సి ఉండగా దానికి సంబంధించి వైద్యాధికారి సమాయత్తమైనట్టు తెలిసింది. ఆరోగ్య పరిస్థితుల నేపథ్యంలో దానిని రద్దు చేశారు.

బదిలీలు చేపట్టాలని పాలిటెక్నిక్ అధ్యాపకుల నిరసన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ సంజయ్ గాంధీ పాలిటెక్నిక్ కళాశాలలో పని చేస్తున్న బోధన,



బోధనేతర సిబ్బంది సాంకేతిక విద్య వ్యవస్థలో సాధారణ బదిలీలు చేపట్టాలని అధ్యాపకులు డిమాండ్ చేశారు. శుక్రవారం భోజన విరామ సమయంలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. గత ఐదు, ఆరు సంవత్సరాలుగా బదిలీలు లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాపోయారు. ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని బదిలీలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఉన్నారు.

విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలపై అవగాహన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ద ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఏఐ) హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో కెరీయర్ కౌన్సిలింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శైలేష్ ఖండేల్వార్ పాల్గొని, సీఏ గురించి అవగాహన, కోర్సు విధానం, ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు వివరించారు. అనంతరం కాళోజీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు విభాగం ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జలగం అనిత, వైస్ ప్రిన్సిపాల్ ప్రభాత్ రావు, చంద్రకాంత్, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

సైన్స్ డిగ్రీ కళాశాలలో తెలంగాణ భాషా దినోత్సవం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో కాళోజీ జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కెప్టెన్ జగ్‌రామ్ అంతర్వేది మాట్లాడుతూ తెలంగాణ భాష ఈరోజు గొప్ప గుర్తింపును పొందిందని తెలిపారు. మన అస్తిత్వాన్ని తెలియజేసే మన భాషను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా తెలుగు భాషా పరిరక్షణ చర్యలు అనే అంశం మీద నిర్వహించిన ఉపన్యాస పోటీలో విజేతలైన విశాల, సుమలతలకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు అందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రడాపు సంతోష్ కుమార్, కపిల్, శ్రీనివాస్, విజయ్ కుమార్, నర్సింగరావు, అశ్రాఫ్ అలీ, అనిత, జ్యోత్స్న, ఆనంద్, రమేష్, నారాయణ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రతీ కార్యకర్త కాంగ్రెస్ గెలుపునకు సైనికుల్లా పని చేయాలని కాంగ్రెస్ నాయకులు కంది శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో తాటిగూడ, కాలనీ మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే జోగు రామన్న హయాంలో ఆదిలాబాద్ ప్రజలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిందన్నారు. తిరిగి కాంగ్రెస్ పార్టీతో మాత్రమే అభివృద్ధి సాధ్యమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నాణ్యత లేదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

బద్దిపొచ్చమ్మ ఆలయంలో సామూహిక కుంకుమార్చన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పవిత్ర శ్రావణ మాసం పర్వదినాలను పురస్కరించుకొని ఆలయాల్లో పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా చివరి శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని పట్టణంలోని కోలిపురలోని బద్దిపోచమ్మ ఆలయంలో సామూహిక కుంకుమార్చన పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు అక్షయ్ దేశ్‌పాండే, ప్రశాంత్ దేశ్‌ముక్‌ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా పలువురు మహిళలు సామూహిక కుంకుమార్చన పూజలో పాల్గొని, భక్తిశ్రద్ధలతో అమ్మవారికి కుంకుమార్చన పూజ చేశారు. దీనికి ముందస్తుగా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయంలో ప్రసాద వితరణ చేపట్టారు.

సత్యసాయి సంస్థ ఆధ్వర్యంలో పేద వృద్ధురాలికి ఇంటి నిర్మాణం

నవతెలంగాణ-తాంసి

పుట్టపర్తి సత్యసాయి సంస్థ ఆధ్వర్యంలో పేద కుటుంబానికి చెందిన వృద్ధురాలుకు ఇంటిని నిర్మించి ఇచ్చిన సత్యసాయి సేవలు మరువలేమని గ్రామసర్పంచ్ అశోక్ అన్నారు. శుక్రవారం పొన్నారి గ్రామంలో నిరుపేద వృద్ధురాలు లక్ష్మికి సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఇంటిని నిర్మించి, సత్యసాయి బృందం సభ్యులు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబా సేవలు కేవలం మన రాష్ట్రంలోనే, మన దేశానికే పరిమితం కాలేదని అన్నారు. బాబా సేవలు 166 దేశాలకు వ్యాప్తి చెందాయని అన్నారు. అందుకే ఆయనకు ఎవరికీ లేనంతగా 180 దేశాల్లో భక్తులు ఉన్నారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం సంతోష దగ్గ విషయమని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రేఖా రఘు, సేవ సమితి జిల్లా అధ్యక్షులు నరసింహరావు, సమితి కన్వీనర్ విలాస్, జిల్లా సేవాదళ్ కోఆర్డినేటర్ ప్రవీణ్, విజయబాబు, విజయ్‌రెడ్డి, సంజయ్, ఆకాష్, కళావతి, సారిక, పద్మ పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో నాణ్యమైన వైద్యం

నవతెలంగాణ-నార్నూర్

ప్రభుత్వాస్పత్రిలో నాణ్యమైన వైద్యం అందిస్తామని హెల్త్ సూపర్‌వైజర్ చరణ్‌దాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం ఇంద్రనగర్‌లో డ్రైడే నిర్వహించిన, అనంతరం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో జ్వరం, జలుబు, దగ్గుతో ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు. గర్భిణీలకు పీహెచ్‌సీలో నాణ్యమైన వైద్యం అందిస్తున్నట్లు ప్రసవాలు జరిగేందుకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వర్షాకాల వ్యాధులపై పాటించే జాగ్రత్తలపై వివరించారు. వైద్య శిబిరంలో వైద్య సిబ్బంది ఈశ్వర్, నిర్మల, జ్యోతి ఉన్నారు.

గిరిజన సంక్షేమ శాఖలోని సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-ఉట్నూర్

గిరిజన సంక్షేమ శాఖలోని సమస్యలు పరిష్కరించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆత్రం భుజంగ్‌రావ్ అన్నారు. టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఐటీడీఏ ముందు ధర్నా చేసి, ఐటీడీఏ పీఓ చాహత్ బాజ్ పాయ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమశాఖలో పని చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల సాధనకు దశల వారిగా ఉద్యమాలు చేస్తున్నామని అన్నారు. ఈనెల 30న గిరిజన సంక్షేమ శాఖ హైదరాబాద్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని సమస్యలను పరిష్కరించాలని పీఓను కోరారు. ధర్నా చేస్తున్న విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈ సంఘం నాయకులు వెంకటేశ్వరరావు, శ్యామ్ రావ్, అర్జున్, నారాయణ, రాజేందర్ ఉన్నారు.

ఓబీసీ రూరల్ మండల అధ్యక్షులుగా వెంకటేష్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ రూరల్ మండల ఓబీసీ విభాగం అధ్యక్షులుగా గోప వెంకటేష్‌ను నియమించినట్లు ఆ పార్టీ ఓబీసీ విభాగం జిల్లా అధ్యక్షులు అంబకంటి అశోక్ తెలిపారు. శుక్రవారం మాజీ మంత్రి సీఆర్ఆర్ నివాసంలో గోప వెంకటేష్‌కు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ సంజీవ్‌రెడ్డితో కలిసి నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

- రిమ్స్‌ను సందర్శించిన కలెక్టర్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రిమ్స్‌కు వచ్చే రోగులకు మెరుగైన వైద్యచికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం రిమ్స్‌ని కలెక్టర్ తనిఖీ చేశారు. ముందుగా అత్యవసర, వివిధ విభాగాలను పరిశీలించి, అందిస్తున్న వైద్య చికిత్సలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రిమ్స్‌లో రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 12 డెంగ్యూ, రెండు మలేరియా కేసులు నమోదైన దృష్ట్యా వైద్యులను అప్రమత్తం చేస్తూ, రోగులకు నాణ్యమైన చికిత్సలు అందించాలని ఆదేశించడం జరిగిందన్నారు. వర్షాకాలం నేపథ్యంలో మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని, వ్యాధుల నియంత్రణకు ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించి, ఇంటి పరిసరాలలో వర్షపు నీరు నిల్వకుండా శుభ్రపరచుకోవాలన్నారు. కూలర్లు, నీటి తొట్టెలు, పాత టైర్లు వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, అలాగే దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్, యాంటి లార్వా పిచికారీ చేయాలన్నారు. పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాల్లో నిరంతరం పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడంతో సీజనల్ వ్యాధులను నియంత్రించడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ వెంట రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.నరేందర్ రాథోడ్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి సునీతకుమారి, ఇతర వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల వినతి



నవతెలంగాణ-అదిలాబాద్‌టౌన్

నేషనల్ హెల్త్ మిషన్ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సమ్మె శుక్రవారం ఐదో రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా సమ్మె శిబిరం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం పీఆర్సీ ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వీరందరికీ వారి క్యాడర్ ప్రకారం వైద్య, ఆరోగ్య శాఖలోని పర్మినెంట్ చేయాలని అన్నారు. ఉద్యోగుల బేసిక్ అలవెన్సులు నిర్ణయించాలని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్‌హెచ్‌ఎంలో పనిచేస్తున్న సుమారు 17 వేల మంది ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, జీఓ అమలు కాని కేడర్లకు కూడా బేసిక్, డీఏ, హెచ్ఆర్ఏ కలిపి గ్రాస్ శాలరీ నిర్ణయించాలన్నారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు హెచ్ఆర్ పాలసీని రూపొందించాలన్నారు. మెడికల్ ఇన్సూరెన్స్, యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

బాసరలో కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-బాసర



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న సేవలను మెడికల్ ఆఫీసర్ ఆకాష్‌ను కలెక్టర్ వరుణ్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సరిపడ మందులను అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. తరగతి గదిలో విద్యార్థులకు విద్యావాలంటీరు తెలుగు పాఠాలు బోధిస్తున్నాడు. విద్యార్థిని మీ మండలం పేరేమిటని కలెక్టర్ ప్రశ్నించడంతో ముధోల్ అని విద్యార్థి సమాధానం ఇవ్వడంతో కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. పనితీరులో మార్పు రావాలని లేనట్లయితే చర్యలు తప్పవని ఇన్‌చార్జి హెచ్‌ఎం నరేందర్ ను హెచ్చరించారు. పాఠశాలలో సరిపడా సిబ్బంది లేరని ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయులు కలెక్టర్‌కు విన్నవించారు. త్వరలోనే భర్తీ చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. వీరి వెంట మెడికల్ ఆఫీసర్ ఆకాష్, తహసీల్దార్ పవన్ చంద్ర, సర్పంచ్ లక్ష్మణరావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సవారి బంగ్లా నిర్మాణానికి భూమిపూజ



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

పల్లె ప్రాంతాలను అభివృద్ధి పథంలో నడుపుతూ, అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, తెలంగాణ ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధిని సాధించామని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని తంతోలి గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు స్థానికులు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం సవారి బంగ్లా షెడ్ నిర్మాణ పనులకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలకు పరిష్కార మార్గాలు చూపుతూ కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా యాపల్‌గూడ సిమెంట్ ఫ్యాక్టరీ ప్రారంభం అవుతుందని స్పష్టం చేశారు. జూనియర్ కళాశాల నిర్మాణంతో పాటు యాభై పడకల ఆస్పత్రిని సైతం నిర్మించుకోనున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా ఇంజనీరింగ్ కళాశాల, వ్యవసాయ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రూ.40 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఐటీ టవర్ నిర్మాణం ద్వారా స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని వివరించారు. ఇప్పటివరకు తాము చేసిన అభివృద్ధిని చూపిస్తూ, ప్రజల వద్దకు వెళ్తున్నామని, అభివృద్ధికే ప్రజలు పట్టం కట్టాలని అన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మెన్ అడ్డి భోజారెడ్డి, ఎంపీపీ గండ్రత్ రమేష్, మార్కెట్ ఛైర్మెన్ కుమ్ర విజయలక్ష్మి రాజు, బీఆర్ఎస్ నాయకులు సెవ్వ జగదీష్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ మెట్టు ప్రహ్లాద్, పీఏసీఎస్ ఛైర్మెన్ పరమేశ్వర్, రమణ, మల్లేష్, సర్పంచ్‌లు లక్ష్మీబాయి భీంరావు, భూమన్న పాల్గొన్నారు.

వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

నవతెలంగాణ-ఉట్నూర్

అభివృద్ధిలో ఆమడ దూరంలోనున్న వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ద్యారంగుల నగేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌భవన్‌లో వడ్డెర కులస్తుల ప్రతి నిధుల మహాసభ వాల్ పోస్టర్లును విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వడ్డెరల జీవితాలు దుర్భరంగా ఉన్నాయని అన్నారు. రాజకీయ ప్రాతినిధ్యం కల్పించి, కులస్తుల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని అన్నారు. క్వారీలలో పూర్తి హక్కు, వడ్డెరలకు కాంట్రాక్ట్ పనులలో 20 శాతం రిజర్వేషన్ కల్పించి, అందరికి ప్రమాద బీమా కల్పించాలన్నారు. ఇతర సమస్యల సాధన కోసం ఈనెల 12న హైదరాబాద్‌లో వడ్డెరల ప్రతినిధుల మహాసభ నిర్వహించడం జరుగుతుందని సమావేశానికి అధిక సంఖ్యలో వడ్డెర నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ సంఘం వ్యవస్థాపకుడు పల్లపు సమ్మయ్య, మండల అధ్యక్షుడు భుజంగరావు, నాయకులు మండలాధ్యక్షులు నాగరాజు, సతీష్, గోవింద్, తిమ్మయ్య సంపంగి, రమేష్ ఉన్నారు.



ఆత్మరక్షణపై తైక్వాండో కోచ్‌ల అవగాహన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని మైదానంలో ఎన్‌సీసీ శిబిరం ఏర్పాటు చేసిన నేపథ్యంలో క్యాడెట్‌లకు వివిధ అంశాలపై శిక్షణ అందిస్తున్నారు. అందులో భాగంగానే శుక్రవారం ఆత్మరక్షణ విద్యపై తైక్వాండో కోచ్‌లు విస్తృత అవగాహన కల్పించారు. ఆకతాయిల వేధింపులు, ఆకస్మాత్తుగా జరిగే దాడుల నుంచి తమను తాము రక్షించుకునేలా శిక్షణ అందించారు. సెల్ఫ్ డిఫెన్స్‌పై సందేహాలను నివృత్తి చేశారు. కోచ్‌ల సూచనలను క్యాడెట్లు శ్రద్ధగా ఆలకించారు. ఈ కార్యక్రమంలో ఎన్సీసీ అధికారులు తేజ్ సింగ్, శ్రీనివాస్ స్వామి, సహ తైక్వాండో క్లబ్ కోచ్‌లు వీరేశ్, మాధవి, వనిత రాథోడ్ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

మండలంలో చించుఘాట్, న్యూరాంపూర్ గ్రామాల్లో నూతనంగా నిర్మించే గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శుక్రవారం ఎంపీపీ గండ్రత్ రమేష్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు దేశంలోనే ఎక్కడలేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, అభివృద్ధి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ కుమ్ర విజయలక్ష్మి రాజు, ఆత్మ ఛైర్మెన్ జిట్ట రమేష్, ఎంపీటీసీ కుమ్ర జంగు బాపు, సర్పంచ్ కుమ్ర శ్యామ్‌రావు, కుమ్ర రాజు, ఎంపీఓ ఆనంద్ కుమార్, పంచాయతీ కార్యదర్శి దేవేందర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అమరవీరులకు నివాళ్లర్పిస్తూ ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యాశాఖ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. శుక్రవారంతో ఈ సమ్మె 11 రోజుకి చేరుకుంది. ఇందులో భాగంగా సమ్మె శిబిరం నుంచి అమరుల స్థూపం వరకు ర్యాలి చేపట్టారు. పాటలు పడుతూ, నినాదాలు చేస్తు నివాళులర్పించారు. అక్కడి నుంచి ఎన్టీఆర్ చౌక్ వరకు వెళ్లి కప్పు గెంతులు వేసి నిరసన తెలిపారు. అనంతరం కుమురం భీమ్ చౌరస్తా చేరుకొని గంట సేపు ఆటపాటలతో కుమురం భీమ్‌కి, పువ్వులు చల్లుతూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి పడాల రవీందర్ మాధవ్ మాట్లాడుతూ కేసీఆర్ తమను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మల్లికా, ప్రశాంత్ రెడ్డి, ప్రవీణ్, రమాదేవి, వెంకటి, రమేష్, నరేష్, రాకేష్, సలీం, ప్రియాంక, సోమన్న, చిరంజీవి, శ్యామ్ సుందర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు ఈత కొలనులో పడి యువకుడు మృతి

నవతెలంగాణ-నిర్మల్

ప్రమాదవశాత్తు ఈత కొలనులో పడి యువకుడు మృతి చెందిన సంఘటన జిల్లా కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని పింజరి గుట్ట ప్రాంతానికి చెందిన కుంట శశికాంత్ (35), పట్టణంలోని శ్రీరామరాజు అనే యజమాని దగ్గర పనిచేస్తున్నాడు. ఇంటిలో కేర్ టెకర్‌గా, అతని కారు డ్రైవర్‌గా గత ఐదు సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్నాడు. గురువారం కుంట శశికాంత్ అతని యజమాని అయిన శ్రీరామరాజు ఇంటి పైన ఉన్న ఈత కొలను శుభ్రం చేయుచుండగా ప్రమాదవశాత్తు స్టాండ్ పైనుంచి ఈత కొలనులో పడ్డాడు. అందులో నీళ్లు లేకపోవడంతో అతని ముక్కుకు తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి అన్న కుంట చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ఆదిలాబాద్ టూ పటాన్‌చెరు రైల్వే లైన్‌కు డీపీఆర్ సిద్ధం చేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ నుంచి రాష్ట్ర రాజధానిని కలిపే ఆదిలాబాద్ టూ పటాన్‌చెరు కొత్త రైల్వే లైన్ కోసం ఫైనల్ డీటెల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) సిద్ధం చేసి కేంద్ర రైల్వే బోర్డుకు నివేదించాలని ఎంపీ సోయం బాపురావు దక్షిణ మధ్య రైల్వే అధికారులను కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లో దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్‌ను కలిసి కొత్త రైల్వే నిర్మాణ పనుల గురించి, ఆదిలాబాద్ నుంచి ముద్‌ఖేడ్ వరకు ఎలక్ట్రిఫికేషన్ పనుల గురించి జీఎంను అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారి 44కు ప్రత్యామ్నాయంగా అదిలాబాద్ నుంచి పఠాన్‌చెరు వరకు 316 కిలోమీటర్ల కొత్త రైల్వే లైన్ కోసం కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ రూ.5706 కోట్ల నిధులు మంజూరు చేసినందున త్వరితగలిన ప్రాజెక్టు అంచనా ప్రతిపాదనలు, డీపీఆర్ రిపోర్ట్ సిద్ధం చేసి పంపితే పనులు త్వరగా పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. అదిలాబాద్, ఇచ్చోడ, నేరడిగొండ, నిర్మల్ మీరుగా బాల్కొండ, ఆర్మూర్, బోధన్, రుద్రూర్, పటాన్‌చెరు రాజధాని వరకు రైల్వే కనెక్టివిటీ పెరగనుందని అన్నారు. అదిలాబాద్ జిల్లాకు రవాణా ప్రయాణ సౌకర్యం మెరుగుపడనుందని తెలిపారు. అదిలాబాద్ నుంచి ముద్‌ఖేడ్ వరకు డబ్లింగ్ లైన్‌కు అనుమతి వచ్చిందని తెలిపారు.

కల్యాణలక్ష్మీ చెక్కుల అందజేత

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తల్లిదండ్రులకు ఆడ పిల్లలు భారం కాకూడదని సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మీ, షాదీముభారక్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని మున్సిపల్ ఛైర్మెన్ జోగు ప్రేమేందర్ అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణానికి చెందిన 78 లబ్దిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మెన్ జహీర్ రంజాని, పట్టణ అధ్యక్షులు అజయ్, మైనార్టీ నాయకులు సలీం పాషా, బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఇజ్జగిరి నారాయణ, పర్వీన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి పలువురు దరఖాస్తులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాబోయే ఎన్నికల దృష్ట్యా బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి ధరఖాస్తులను బీజేపీ ఆహ్వానిస్తుంది. దీంతో ఆదిలాబాద్ నియోజకవర్గ అభ్యర్థుల సంఖ్య పెరుగుతోంది. ఇది వరకే ఎమ్మెల్యే అభ్యర్థిగా పలువురు దరఖాస్తులు చేసుకోగా తాజాగా శుక్రవారం మరికొందరు దరఖాస్తు చేసుకున్నారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వకుళాభరణం ఆదినాథ్ శుక్రవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో దరఖాస్తును అందజేశారు. అలాగే బీజేపీ రాష్ట్ర నాయకురాలు సుహాసినిరెడ్డి దరఖాస్తు చేసుకున్నారు. గతంలో ఉమ్మడి జిల్లా జెడ్పీ ఛైర్‌పర్సన్‌గా సుహాసినిరెడ్డి సేవలందించారు.అదేవిధంగా బడాల విలాస్‌రెడ్డి సైతం ధరఖాస్తు చేసుకున్నారు.

అధిక వర్షాలతో పత్తిలో తెగుళ్లు

నవతెలంగాణ-భీమారం



ప్రస్తుతం అధిక వర్షాలతో పత్తి పంటకు పారావిల్ట్ తెగులు ఆశిస్తుందని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జె.బాపు తెలిపారు. శుక్రవారం మండలంలోని ఆరెపల్లి గ్రామంలోని పత్తి పంట సాగు క్షేత్రాలను ఏఈఓ అరుణ్ కుమార్‌తో కలిసి సందర్శించారు. గ్రామ రైతులు సాగు చేస్తున్న పత్తి పంటను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పత్తి పంటకు సూర్యరశ్మి అందడం లేదన్నారు. దీంతో మొక్క ఆకులు వడలిపోయి, పూత రాలిపోతున్న లక్షణాలు పారీవిల్ట్ తెగుళ్లకు కారణమని తెలిపారు. రైతులు వెంటనే తెగుళ్ల నివారణకు 3 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్‌ను ఒక లీటర్ నీటిలో కలిపి చెట్టు మొదట్లో వేర్లు తడిసే విధంగా పోయాలని సూచించారు.

సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-బెజ్జూర్



సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని అంగన్‌వాడీలు ఆరోపించారు. సమస్యల సాధనకోసం శుక్రవారం డిప్యూటి తహసీల్దార్‌కు సమ్మె నోటిస్‌ను అందించారు. ఈ నెల 11 నుంచి సమ్మె చేపటనున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లను రెగ్యుల్ చేయాలని, పదవి విరామణ పొందిన వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. పని బారం తగ్గించడంతో పాటు రిటైర్డ్ అయిన అంగన్‌వాడీలకు రూ.లక్ష, ఆయాలకు రూ.50 వేలు ఇస్తామని ప్రభుత్వం చెపుతుందన్నారు. దీంతో తాము నష్టపోతున్నామని, తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు తిరుపతమ్మ రమాశ్రీ, స్వప్న, లలిత, శారద ఉన్నారు.

లేబర్ కమిషనర్‌తో జరిగిన ఒప్పందం అమలు చేయాలి



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

మైనింగ్ స్టాఫ్‌కు లేబర్ కమిషనర్‌తో జరిగిన ఒప్పందాన్ని అమలు చేయాలి సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కేకే5 గనిలో వీటీసీలలో రిటైర్డ్ మైనింగ్ స్టాఫ్ అండ్ టెక్నికల్ స్టాఫ్‌ను తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం మేనేజర్ భూశంకరయ్యకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీటీసీలలో ఖాళీలను సీనియర్లతో భర్తీ చేయకుండా రిటైర్డ్ వారిని తీసుకుంటామని యాజమాన్యం సర్క్యులర్ ఇవ్వడం ఎంటాని ప్రశ్నించారు. లేబర్ కమిషనర్‌తో అన్ని యూనియన్ల మైనింగ్ వారికి సర్ఫేస్ హోదాల్లో ఉద్యోగం కల్పిస్తామని, దానికి 60 రోజుల్లో కమిటీ వేస్తామని చెప్పి సంవత్సరం దాటిందన్నారు. అయిన ఇప్పటికీ కమిటీ వేయకుండా నిర్లక్ష్యం చేస్తూ మైనింగ్ స్టాఫ్‌ను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ పారిశ్రామిక అశాంతిని రేకెత్తించవద్దన్నారు. యాజమాన్యం వెంటనే మైనింగ్ లేబర్ కమిషన్‌తో ఒప్పందం మేరకు పెండింగ్ అంశాలపై సర్క్యులర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు ఎస్.వెంకట స్వామి, కార్యదర్శి అల్లి రాజేందర్, అసిసెటంట్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్, ఆర్గనైజర్ భేతి భరత్, చైతన్య రెడ్డి, వడ్లకొండ శివ, పాల్గొన్నారు.

ఓపెన్‌వర్శిటీలో ప్రవేశానికి దరఖాస్తులు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీలో 2023-24 సంవత్సరానికి డిగ్రీలో ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎస్‌కేఈ డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ తూడూరు దత్తాత్రేయ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్ పాస్ లేదా దానికి సమాన అర్హత కలిగిన అభ్యర్థులు బీఏ, బీకాం, బీఎస్‌సీ కోర్సులలో చేరేందుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 30 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, పూర్తి వివరాలకు 9866398678, 9494314314 నెంబర్‌లలో సంప్రదించాలని సూచించారు.

జ్వరంతో ఒకరు మృతి

నవతెలంగాణ - బెజ్జూర్

మండల కేంద్రానికి చెందిన సఫియాబేగం(65) తీవ్ర జ్వరంతో బాధపడుతూ గురువారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం గత నాలుగు రోజుల నుండి తీవ్రమైన జ్వరం రావడంతో ఆమెను ఉన్నత వైద్యం కోసం మంచిర్యాలకు తరలించారు. చికిత్స పొందుతూ తీవ్ర అస్వస్థకు గురై మరణించినట్లు తెలిపారు.

12న నాయీబ్రాహ్మణుల ఆత్మగౌరవ సభ

నవతెలంగాణ-కాగజ్‌నగర్

నాయీబ్రాహ్మణ సేవా సంఘం ఆత్మగౌరవ సభను ఈ నెల 12న పట్టణంలోని బంధన్ ఫంక్షన్ హాలులో నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షులు కుదురుపాక ఇస్తారి, పట్టణ అధ్యక్షులు జంపాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జంపాల రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ సమావేశానికి ప్రతీ మండలం నుండి కమిటీ సభ్యులు హాజరు కావాలని కోరారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



నవతెలంగాణ - భీమిని

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో షేక్ సఫ్దర్ అలీ అన్నారు. మండలంలోని ఎస్సీ, ఎస్టీ వాడలో శుక్రవారం డ్రై డేను నిర్వహించారు. నిల్వ ఉన్న నీటిని తొలగించారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియలకు దోమలే కారణమని, అవీ వృద్ధి చెందకుండా ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్‌రావ్, అంగన్వాడీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, ఐకేపీ, సిబ్బంది పాల్గొన్నారు.

పండుగలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి



నవతెలంగాణ-తాండూర్

మతసామరస్యతను కాపాడుతూ ప్రశాంత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని బెల్లంపల్లి ఏసీపీ సదయ్య అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి పోలీసు స్టేషన్‌లో మతపెద్దలతో శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. రాబోయే గణేష్ చవితి, మిలాద్ ఉన్ నబీ ఉత్సవాల్లో ఎలాంటి ప్రశాంతంగా జరిగేల ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈసారి గణేష్ నిమజ్జనం, మిలాద్-ఉన్-నబీ పండుగలు ఒకే రోజు వస్తున్నాందున పండగలను శాంతియుతంగా నిర్వహించుకోవాలన్నారు. సెప్టెంబర్ 19న వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం, 28న నిమజ్జనం జరగుతుందన్నారు. అదే రోజు మిలాద్- ఉన్-నబీ పండుగ ఉండడం వల్ల ముస్లింలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తారని తెలిపారు. ఇరు మతాలకు సంబంధించిన పండుగలు రావటంతో శాంతిభద్రతల సమస్యలు తలెత్తేకుండా చూడాలన్నారు. కాగా గణేష్ నిమజ్జనం ఉండడంతో మిలాద్ ఉన్ నబి ర్యాలీలను ముస్లింలు వాయిదా వేయడానికి అంగీకరించినట్లు తెలిపారు.

రోడ్లను నిర్మించలేని దుస్థితిలో కేసీఆర్ ప్రభుత్వం

- సిర్పూరు అభివృద్ధికి రూ. 100 కోట్లు కేటాయించాలి
- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



నవతెలంగాణ-కాగజ్‌నగర్

సిర్పూరు నియోజకవర్గంలో కనీసం రోడ్లను కూడా నిర్మించలేని దుస్థితిలో కేసీఆర్ ప్రభుత్వం ఉందని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌక్‌లో పట్టణంలోని రోడ్ల పరిస్థితిపై విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పట్టణంలోని రోడ్లన్నీ గుంతలమయంగా మారి, ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికార పార్టీ నాయకులకు పట్టింపు లేదన్నారు. మునుగోడు ఉప ఎన్నికలకు ముందు ఆగమేఘాల మీద రూ. వందల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి రోడ్లను అభివృది చేసిన కేసీఆర్ సిర్పూరు నియోజకవర్గంలో మాత్రం ఎందుకు రోడ్లను నిర్మించడం లేదని ప్రశ్నించారు. ఈ నియోజకవర్గానికి రూ. 100 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి రోడ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఈజ్‌గాంలో పార్టీ కార్యాలయం ప్రారంభం

కాగజ్‌నగర్ మండలం ఈజ్‌గాంలో శుక్రవారం బీఎస్పీ కార్యాలయాన్ని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి ఆయన భారీ మోటారు సైకిల్ ర్యాలీని నిర్వహించారు. అనంతరం కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ కార్యదర్శి అర్షద్‌హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి సిడాం గణపతి, మాజీ జడ్పీటీసీ పిల్లల తిరుపతి, నాయకులు షేక్ చాంద్‌పాషా, ముస్తాఫిజ్, మనోహర్, రాంప్రసాద్, ఇంతియాజ్ పాల్గొన్నారు.

రోడ్డుపై వంటావార్పుతో నిరసన



నవతెలంగాణ-నస్పూర్

తమను క్రమబద్ధీకరించాలని సమగ్ర శిక్ష అభియాన్, నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు సమ్మె కొనసాగిస్తున్నారు. రోజుకో రీతిలో నిరసనలు తెలుపుతూ తమ న్యాయడిమాండ్‌ను వ్యక్తం చేస్తున్నారు. వీరి సమ్మెకు ఆమ్ ఆద్మీపార్టీ నాయకులు మద్దతు తెలిపారు. మంచిర్యాల ఐబీ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహనికి వినతి పత్రం అందించారు. రోడ్డుపై వంటవర్పు నిర్వహించి సహపంక్తి భోజనం చేశారు. బతుకమ్మ ఆటలు ఆడుతూ తమ నిరసను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ ప్రధాన కార్యదర్శి నయీమ్ పాషా మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న ప్రభుత్వం బేటి బచావో బేటి పడావో అనే సిద్ధాంతంతో విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకొస్తున్నప్పటికీ సరైన వ్యవస్థ లేదన్నారు. రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ బంగారు తెలంగాణ అని చెప్పుతూ ఇతర విభాగంలో ఉన్న ఉద్యోగులను పర్మినెంట్ చేస్తూ విద్యవ్యవస్థలో ఉన్న సమగ్ర శిక్ష అభియాన్, ఆరోగ్యశాఖలోని ఎన్‌హెచ్ఎం ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. సమాన పనికి సమాన వేతనం, పే స్కేల్, కనీస వర్కింగ్ అవర్స్, ఆరోగ్య భద్రత, ఉద్యోగ భద్రత ఇవ్వడంతో పాటు శాశ్వతంగా సంబంధిత శాఖలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ విభాగం అధ్యక్షుడు మేకల శ్రీనివాస్, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు రాజేందర్, సంతోష్, విజయ్‌కాంత్, వంశీ, రాజేష్, సంతోష్ పాల్గొన్నారు

ఆసిఫాబాద్ : తమ డిమాండ్లు పరిష్కరించి సర్వీస్ రెగ్యులర్ చేయాలని డిమాండ్‌తో కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్ష శుక్రవారం 12వ రోజుకు చేరుకుంది. మాజీ మండల విద్యాశాఖ అధికారి నాంపల్లి శంకర్ సమ్మెకు మద్దతు తెలిపారు. సమ్మె శిబిరం వద్దకు వచ్చిన బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జడ్పీటీసీ అరిగేల నాగేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు. దీక్షల ఖర్చులకోసం ఉద్యోగులకు రూ.10 వేలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మీ, జిల్లా గౌరవ అధ్యక్షులు మోహన్, ప్రధాన కార్యదర్శి తుకారాం, కోశాధికారి నగేష్, మీడియా ప్రతినిధి గేడేకార్ సంతోష్ కుమార్, అధికార ప్రతినిధి పవన్, నాయకులు దుర్గం సందీప్, పీటీఐ అధ్యక్షుడు సత్యనారాయణ, ఐఈఆర్పీ అధ్యక్షురాలు స్రవంతి, కేజీబీవీ నాన్ టీచింగ్ సిబ్బంది భవాని, తిరుమల, మమత పాల్గొన్నారు.



అంగన్‌వాడీలపై బెదిరింపు చర్యలు మానుకోవాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఆర్.త్రివేణి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌తో సమ్మెకు సిద్ధమవుతున్న అంగన్‌వాడీలపై అధికారులు బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి ఆర్.త్రివేణి అన్నారు. జిల్లా కేంద్రంలో యూనియన్ గౌరవాధ్యక్షురాలు ఉమా అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం, రాష్ట్రంలో ఉద్యోగులు అనేక పోరాటాలు చేశారన్నారు. ఆగస్టు 18న స్వయంగా ఐసీడీఎస్ మంత్రి అంగన్‌వాడీ సంఘాలతో చర్చలు నిర్వహించారన్నారు. అనేక అంశాలపైన నిర్దిష్టంగా హామీలు ఇచ్చారని, హామీ ప్రకారం గతంలో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేశామన్నారు. ఆగస్టు 25న ప్రభుత్వం ఇచ్చిన హామీలకు భిన్నంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను సగం తగ్గించి, టీచర్లకు రూ.లక్ష, హెల్పర్స్‌కు రూ.50 వేలు ప్రకటించారన్నారు. మిగిలిన వేతనాల పెంపు, ఇతర అంశాలు పరిష్కారం చేయలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెకు సిద్ధం అయ్యారన్నారు. ప్రభుత్వం అనుసరించిన విధానంతో సెప్టెంబర్ 11 నుండి సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేయాలే కానీ బెదిరింపులకు గురి చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మీ, రమ, వీణ, కృష్ణవేణి, వనిత, మల్లేశ్వరీ, వై.అరుణ, సువర్ణ, లక్ష్మీ, భాగ్య, అంజలి, అంబికా, సూర్యమణి పాల్గొన్నారు.

నీతి అయోగ్ ద్వారా తిర్యాణికి ప్రత్యేక నిధులు

- జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మీ
- మౌలిక వసతుల కల్పనకు నిధుల వినియోగం
- జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



నీతి అయోగ్ పథకంలో భాగంగా జిల్లాలోని తిర్యాణికి ప్రత్యేక నిధులు మంజూరు కానున్నయని జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మీ తెలిపారు. నీతి అయోగ్ నిధులకు సంబంధించి అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ బోర్కడ హేమంత్, జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారిలతో కలిసి తిర్యాణి మండల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయితీ కార్యదర్శులు, విద్య, వైద్య, వ్యవసాయ శాఖ అధికారులు, అంగన్వాడీ సిబ్బందితో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో నీతి అయోగ్ ద్వారా వెనుకబడిన జిల్లాల ఎంపికలో భాగంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని తిర్యాణి మండలాన్ని ఎంపిక చేయడంతో ప్రత్యేక నిధులు మంజూరవుతాయన్నారు. జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ మాట్లాడుతూ తిర్యాణి మండలంలో అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన నీతి అయోగ్ పథకం ద్వారా చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీల ద్వారా గర్భిణీలకు, బాలలకు పోషకాహారం పంపిణీ, మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించడంతో పాటు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించి ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా పంట సాగుపై రైతులకు అవసరమైన మెలకువలు, సూచనలు అందిస్తూ రెండు పంటలకు సాగునీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నామని పేర్కొన్నారు. నీతి అయోగ్ ద్వారా 9 రంగాలలో 39 అంశాలను మండలంలో అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నీతి అయోగ్ ద్వారా అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనపై గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించి పనుల నిర్వహణపై కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అనంతరం నీతి అయోగ్ సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, సీపీఓ రవీందర్, డీడబ్ల్యూఓ సావిత్రి, తిర్యాణి ఎంపీపీ శ్రీదేవి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాగజ్‌నగర్ : కాగజ్‌నగర్ పట్టణంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ కమలాకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక 33/11కేవీ సబ్ స్టేషన్‌లో నెలవారీ మరమ్మత్తుల కారణంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

మందమర్రి : పట్టణం, పరిసర గ్రామీణ ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ మల్లేశం పేర్కొన్నారు. అందుగులపేట సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా శనివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు మందమర్రి జీఎం కార్యాలయం, యాపల్, మందమర్రి, మార్కెట్ ఏరియా, దీపక్ నగర్, పాలచెట్టు, పులిమడుగు, అందుగులపేట. కోటేశ్వరరావు పల్లి, బొక్కలగుట్ట ప్రాంతాల్లో అంతరాయం ఉంటుందన్నారు.

ఎస్ఎఫ్ఐ నాయకుల నిరసన



నవతెలంగాణ-కాగజ్‌నగర్

సంగారెడ్డి, కరీంనగర్‌లో ఎస్ఎఫ్ఐ నాయకులపై ఏబీవీపీ కార్యకర్తల దాడిని ఖండిస్తూ శుక్రవారం కాగజ్‌నగర్‌లో ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి దిగిడ ప్రకాష్ మాట్లాడుతూ ఈ నెల 8,9,10 తేదీలలో సంగారెడ్డిలో నిర్వహించే రాష్ట్ర ప్లీనరీ సమావేశాల సందర్భంగా ఏర్పాట్లు చేపడుతున్న జిల్లా నాయకత్వంపై ఏబీవీపీ నాయకులు దాడి చేశారని అన్నారు. సైద్ధాంతికంగా ఎదుర్కొనే దమ్ము లేకనే ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు నవీన్‌కుమార్, శ్రీకాంత్, నాయకులు హరీష్, రాజ్‌కుమార్, లక్ష్మణ్, రాంచందర్ పాల్గొన్నారు.

బీటీ రోడ్లకు నిధులు మంజూరు

నవతెలంగాణ-తాండూర్

మండలంలోని బోయపల్లి ఎంపీటీసీ పరిధిలోని పలు గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణం కోసం ఐటీడీఏ ద్వారా నిధులు మంజూరైనట్లు ఎంపీటీసీ మాసాడి శ్రీదేవి తెలిపారు. బోయపల్లి నేషనల్ హైవే నుండి కత్తర్ల వరకు రూ. కోటి 60 లక్షలు, నేషనల్ హైవే నుండి గొండగూడెంను కలుపుతూ బుగ్గ టెంపుల్ వరకు రూ. 2.40 కోట్లు మంజూరయ్యాని తెలిపారు. కత్తర్ల, గుండగూడెం, బోయపల్లి గ్రామాల ప్రజల ఇబ్బందులను తెలుసుకున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నిధుల మంజూరుకు కృషి చేశారన్నారు. నిధుల మంజూరును హర్షిస్తు ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యను అంకుశం రాజమౌళి, ద్వారకాపూర్ బీఆర్ఎస్ నాయకులు సత్తయ్య టీఎన్టీఈసీ నాయకులు నారాయణ, కార్యకర్తలు శాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

భారీగా రేషన్‌బియ్యం పట్టివేత



నవతెలంగాణ-సిర్పూర్(టి)

మహారాష్ట్ర నుండి తెలంగాణ రాష్ట్రానికి తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. రేషన్‌బియ్యం తరలిస్తున్నారనే పక్కా సమాచారంతో గురువారం రాత్రి సిర్పూర్ రైల్వేగేటు వద్ద తనిఖీలు నిర్వహించి అక్రమంగా తరలిస్తున్న రేషన్‌బియ్యం స్వాదీనం చేసుకున్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీలు రాజ్‌కుమార్, శ్యాంలాల్ తెలిపిన వివరాల ప్రకారం గురువారం రాత్రి మహారాష్ట్రలోని వీరూర్ నుండి నిజామాబాద్ జిల్లాకు లారీలో 261 క్వింటాళ్ల రేషన్‌బియ్యం తరలిస్తున్నారని సమాచారం వచ్చింది. సిర్పూర్ రైల్వేగేటు వద్ద అనుమానం వచ్చి లారీని తనిఖీ చేసి రేషన్‌బియ్యమని నిర్ధారించుకున్నారు. లారీ డ్రైవర్ వద్ద సరైన ధృవీకరణ పత్రాలు లేకపోవడంతో డ్రైవర్ జాంగిర్‌ను విచారించారు. వీరూర్‌కు చెందిన మనోజ్ సర్దా అనే వ్యక్తి గూన్‌పిప్పిరికి చెందిన అమూల్ బొమ్మకంటి వద్ద 261 క్వింటాళ్లు కొనుగోలు చేసినట్టు తెలిసింది. వీటి విలువ సుమారు రూ.7.50 లక్షలు ఉంటుందని, లారీ డ్రైవర్‌తో పాటు ఇద్దరిపై సిర్పూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, పట్టుబడిన బియ్యాన్ని సిర్పూర్ ఎంఎల్ఎస్ పాయింట్‌కు అప్పగించినట్టు వివరించారు. తనిఖీలో ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది పంజాల బుల్లెట్, చిట్యాల తరుణ్ ఉన్నారు.

గుడుంబా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

నవతెలంగాణ-భీమిని

మండలంలోని అక్కలపల్లి గ్రామ శివారులో గుడుంబా అమ్ముతున్నారనే సమాచారం మేరకు ఎస్సై మహేందర్ దాడి చేసి ఒకరిని అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి రెండు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

మేరీ మట్టి-మేరీ దేశ్ కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ -వేమనపల్లి

మండలకేంద్రంలో శుక్రవారం మేరీ మట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని బీజేపీ మండల అధ్యక్షులు బైస మల్లేష్ ప్రారంభించారు. ఇంటింటికి తిరుగుతూ మట్టిని సేకరించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆజాదీకా అమత్ మహోత్సవం ముగింపు కార్యక్రమంలో భాగంగా దేశ రాజధాని ఢిల్లీలో పవిత్ర అమత వాటిక నిర్మాణం చేపడుతున్నారు. ప్రతి గ్రామం నుండి మట్టి సేకరించి పంపనున్నట్లు తెలిపారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వీరుల సంస్మరణార్థం దేశ రాజధాని ఢిల్లీలో పవిత్ర అమతవాటిక నిర్మిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్టి వెంకట కృష్ణ, మండల ఉపాధ్యక్షులు ఏట మధుకర్, ప్రధానకార్యదర్శి గణపురం సంతోష్, బట్టు మల్లేష్, దుర్గం పుల్లయ్య, కొండ రవి, కుబిడే అంజి, కొఠారి సతీశ్ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం

నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలో ఎస్అండ్‌పీసీ విభాగంలో తొమ్మిది సంవత్సరాలుగా సేవలను అందించి కొత్తగూడెం ఏరియాకి బదిలీపై వెళ్తున్న సీనియర్ ఇన్స్‌పెక్టర్ అజీముద్దీన్‌ను శ్రీరాంపూర్ భద్రత విభాగం సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్ ఘనంగా సన్మానించారు. సింగరేణి ఆస్తులను పరిరక్షించడంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శంకరయ్య, షిఫ్ట్ జమేదార్లు, జమేదారులు కనకయ్య, రామచందర్, శ్రీనివాస్, నాగమల్లేశ్వరరావు, టీబీజీకేఎస్ ఫిట్ సెక్రెటరీ వుప్పాల సదానందం, ఏఐటీయూసీ ఫిట్ సెక్రెటరీ మల్లికార్జున్, సీనియర్ సెక్యూరిటీ గార్డ్ నారాయణ పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థిగా మండలవాసి దరఖాస్తు

నవతెలంగాణ-చింతలమానేపల్లి

సిర్పూర్(టి) నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీజేపీ తరపున పోటీ చేసేందుకు మండలంలోని డబ్బా గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా ప్రధాన కర్యదర్శి దోని శ్రీశైలం హైదరాబాద్‌లోని కార్యాలయంలో శుక్రవారం దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 60 నుండి 70 శాతం బీసీలే ఉన్నారని, ఈ సారి బీసీలకు అవకాశం కల్పించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ముత్తు అశోక్ కుమార్, అధికార ప్రతినిధి శ్యామ్‌రావ్, సికింద్రాబాద్ మాలి సంక్షేమ సంఘం అధ్యక్షుడు లెండుగురె మధుకర్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సర్పంచ్ సన్మానం

నవతెలంగాణ-తాండూర్

తహసీల్దార్ రోహిత్ దేశ్‌పాండేను సర్పంచ్ నవీన్‌కుమార్ సన్మానించారు. శుక్రవారం ఓటరు నమోదు అవగాహన కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్‌గా బాధ్యతలు తీసుకొని మొదటిసారిగా తాండూర్ గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా శాలువాతో సన్మానించి మొక్కను బహుకరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, ఎంపీఓ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి తపాస్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



పరిపాలన వికేంద్రీకరణకు కొత్త జీపీల తోడ్పాటు

ఆసిఫాబాద్: పరిపాలన వికేంద్రీకరణకు త్వరితగతిన సమస్యల పరిష్కారానికి నూతన పంచాయతీలు తోడ్పడుతున్నాయని ఎంపీపీ మల్లికార్జున్ తెలిపారు. మండలంలోని మాలనుగొంది గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనం కోసం స్థల పరిశీలన చేయడంతో పాటు అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన గ్రామ పంచాయతీల నిర్మాణాల వల్ల ప్రజలకు పరిపాలన అందుబాటులోకి వస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన వికేంద్రీకరణ కోసం అనేక చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలీబీన్ అహ్మద్, ఎంపీటీసీ లింగు, సర్పంచ్ మడవి సీత, ఎంపీఓ ప్రసాద్, నాయకులు తిరుపతి పాల్గొన్నారు.



అభివృద్ధి చేసిన ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించాలి

- ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



నవతెలంగాణ - కాసిపేట

రాష్ట్రంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసిన తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రజలు మళ్లీ గెలిపించాలని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య కోరారు. శుక్రవారం మండలంలోని లంబాడితండ(కె) గ్రామ పంచాయతీలో రూ.20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులతో పాటు రూ.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. రూ.20లక్షలతో నిర్మించే మల్కేపల్లి గ్రామ పంచాయతీ నిర్మాణ పనులు ప్రారంభించారు. రొట్టెపల్లి గ్రామంలో రూ.5లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందిందన్నారు. మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. బెల్లంపల్లిలో మూడోసారి కూడా ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇచ్చారని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని, ఎమ్మెల్యేగా మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రొడ్డ లక్ష్మీ, జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, వైస్ ఎంపీపీ పూస్కూరి విక్రంరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి, ఎంపీడీవో ఎంఏ అలీం, ఎంపీవో నాగరాజు, ఎంపీటీసీ కొండబత్తుల రాంచందర్, మాజీ సహకార ఛైర్మన్ పూస్కూరి వంశీకృష్ణారావు, సర్పంచులు ప్రమీలగౌడ్, రాంటెంకి శ్రీనివాస్, ముత్యాల స్వప్న, కుడిమెత లక్ష్మీ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా పోటీలో ఉంటా : రేఖానాయక్

నవతెలంగాణ-జన్నారం

ఎమ్మెల్యే అభ్యర్థిగా వచ్చే ఎన్నికల్లో పోటీలో ఉంటానని రేఖానాయక్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఏఆర్ఎస్ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎస్టీ మహిళా కావడంతోనే తనకు బిఆర్ఎస్ టికెట్ ఇవ్వలేదన్నారు. 9సంవత్సరాలు ఖానాపూర్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానన్నారు. ప్రజలు తప్పకుండా తనను ఎమ్మెల్యేగా మరోసారి గెలిపిస్తారని పేర్కొన్నారు. పోటీలో ఉండి ఖానాపూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి ప్రజలు మద్దతును కోరుతామన్నారు. మండలంలోని రోటిగూడ గ్రామంలో బ్రిడ్జి నిర్మాణానికి రూ.2కోట్లు మంజూరయ్యాయన్నారు. టీజీపల్లె నుంచి కామన్‌పెల్లి వరకు రూ.225లక్షల వ్యయంతో మూడు కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, రామ్‌తండా నుంచి సోనాపూర్, లక్ష్మీదేవి టెంపుల్ నుంచి చింతగూడ గ్రామపంచాయతీ రోడ్డు వరకు హాస్టల్ తండా నుంచి నాయకపుగూడ వరకు రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని గ్రామాల అభివృద్ధికి సహకరిస్తానన్నారు. ప్రజలు తనను గుర్తించి మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఆమె వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్యం సతీష్, డైరెక్టర్ మున్ను, మామిడి విజయ్, వెంకటేష్ ఉన్నారు.

రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయాలి



నవతెలంగాణ - కౌటాల

పూర్తి స్థాయిలో రుణమాఫీ జరగలేదని తెలుగుదేశం పార్లమెంటు అధ్యక్షుడు గుల్లపల్లి ఆనంద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలుగా పరిపాలించి రుణమాఫీ అని చెపుతూ పూర్తిస్థాయిలో ఇప్పటివరకు రుణమాఫీ జరగలేదన్నారు. రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొందని ఎద్దేవా చేశారు. వెంటనే ప్రతి ఒక రైతుకు 2022 వరకు తీసుకున్న రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతులకు 24 గంటల ఉచిత కరెంటు అని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ సమావేశంలో చెప్పడం తప్ప కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. రాత్రిలో కాకుండా ఉదయం నుండి సాయంత్రం వరకు నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఆ తర్వాతే రాబోయే ఎన్నికల్లో ఓటు అడగాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి పరుచూరి సురేష్‌కుమార్, రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి జటంగుల దేవేందర్, మండల అధ్యక్షుడు సీహెచ్ గులాబ్‌రావు, రాష్ట్రస్థాయి నాయకులు రాంచందర్ ఉన్నారు.

విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

నవతెలంగాణ-భీమారం

ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని తహసీల్దార్ విశ్వంబర్ సూచించారు. శుక్రవారం జడ్పీహై స్కూల్ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా 'నేను నా ఓటు హక్కును కచ్చితంగా వినియోగించుకుంటా' అనే నినాదంతో ఓటు వినియోగంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ గద్దె రాంరెడ్డి, ఆర్ఐ అరుణ, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, బీఎల్వోలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భీమిని : అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని విద్యార్థులతో అవగాహన ర్యాలీ చేపట్టారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ షేక్ సఫ్దర్ అలీ, ఏపీఓ భాస్కర్‌రావు, ఉపాధ్యాయులు, బీఎల్ఓలు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలి

తాండూర్ : బీసీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మంచిర్యాల నియోజకవర్గ టికెట్‌ను కేటాయించాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి కోరారు. శుక్రవారం రాష్ట్ర బిజెపి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. 30 సంవత్సరాల నుండి మంచిర్యాల నియోజకవర్గంలో బీసీలకు అవకాశం ఇవ్వనందున 80శాతం ఉన్న బీసీలకు ఈసారైనా అవకాశం ఇవ్వాలని కోరారు. 25 సంవత్సరాల నుండి బిజెపిలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ ప్రస్తుతం జిల్లా ఉపాధ్యక్షుడిగా రెండవసారి కొనసాగుతున్నట్లు తెలిపారు. మంచిర్యాల ఎమ్మెల్యేగా అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే బీసీల మద్దతుతో సీటు కైవసం చేసుకోనున్నట్లు తెలిపారు. ఆయన వెంట బిజెపి నాయకులు ఉన్నారు

ఓటు విలువ తెలుసుకొని ఓటేయాలి

- అదనపు కలెక్టర్లు రాహుల్, సబావత్ మోతీలాల్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీలు

నవతెలంగాణ-నస్పూర్

ప్రతి ఒక్కరు ఓటు విలువ తెలుసుకొని, ఎన్నికల సమయంలో తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకొని రాష్ట్రాన్ని, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించే సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) సబావత్ మోతీలాల్ అన్నారు. శుక్రవారం స్వీప్ కార్యక్రమంలో భాగంగా నస్పూర్ మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో రాయల్ టాకీస్ నుండి సిసిసి షిర్కె సెంటర్ వరకు మున్సిపల్ కమిషనర్ టి.రమేష్, తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, మున్సిపల్ చైర్పర్సన్ ఈసంపల్లి ప్రభాకర్‌తో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు గల ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ వివరాలు సరిచూసుకోవాలని, పేర్లు లేని వారు వెంటనే ఫారం-6 ద్వారా ఓటు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 19 వరకు నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, సవరణలు, తొలగింపుల కొరకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా 18, 19సంవత్సరాల వయస్సు నిండిన వారిని గుర్తించి ఓటరు జాబితాలో నమోదు చేసే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఓటు ఆవశ్యకత, విలువపై ప్రజలందరికీ తెలిసే విధంగా చునావ్ పాఠశాల, ఎలక్టోరల్ లిటరసీ కాలేజ్ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తామని తెలిపారు.





కాసిపేట : 18 ఏళ్ల నిండిన అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఆడిషనల్ కలెక్టర్ రాహుల్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కోమటిచేను గ్రామ పంచాయతీలోని వరిపేట గ్రామంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామ సభకు హాజరై మాట్లాడారు. చనిపోయిన వారిని ఓటరు జాబితా నుంచి తొలగించాలని, వరిపేట గ్రామంలోనే పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళలు తప్పకుండా వంద శాతం ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో ఎంఏ అలీం, ఎంపీవో నాగరాజు, సర్పంచ్ రాంటెంకి శ్రీనివాస్, కార్యదర్శి ఉదయ్ పాల్గొన్నారు.

నిద్ర పోతున్న నిఘా నేత్రాలు

- భీమినిలో అలంకారప్రాయంగా సీసీ కెమెరాలు



నవతెలంగాణ-భీమిని

నేరాల నివారణలో నేడు సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలకం. చిన్న నేరాల నుండి మొదలుకొని పెద్ద పెద్ద నేరాల వరకు నేరస్థులను పట్టించడంలో ఈ కెమెరాలు ఎంతో దోహదపడుతున్నాయి. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన సీసీ కెమెరాల పట్ల పోలీసు శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. మండల కేంద్రంతో పాటు మండల కేంద్రానికి వెళ్లే రహదారిలో ఉన్న కొన్ని సీసీ కెమెరాలు పని చేయడం లేదు. ముఖ్యంగా రాంపూర్ నుండి భీమిని వెళ్లే రహదారిలో మూడు రోడ్ల కూడలిలో ఏర్పాటు చేసిన మూడు సీసీ కెమెరాలు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. ఈ సీసీ కెమెరాల ద్వారా రాంపూర్ వైపు, మల్లిడి వైపు, భీమిని వైపు వెళ్లే వారిని గుర్తు పట్టే అవకాశముంది. మండల కేంద్రంలో ఎలాంటి సంఘటన జరిగినా ఈ మూడు రోడ్ల కూడలి నుండే నిందితులు బయటకు వెళ్లే అవకాశముంది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఈ కూడలి వద్ద సీసీ కెమెరాలు నిరుపయోగంగా ఉండడం పోలీసు శాఖ నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తోంది. దీనిపై ఎస్ఐ మహేందర్‌ను వివరణ అడగగా మొత్తం 58 కెమెరాలు ఉన్నాయని, ఇందులో కొన్ని కెమెరాలు ఇటీవల కురిసిన గాలి వానకు పని చేయకపోవచ్చని తెలిపారు.

భద్రతా ప్రతి ఒక్కరి బాధ్యత : కేహెచ్ఎన్ గుప్తా



నవతెలంగాణ-నస్పూర్

గనిలో ప్రమాదాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ కేహెచ్ఎన్ గుప్తా అన్నారు. శుక్రవారం ఎస్ఆర్పీ 3,3ఏ గనిలో ఎస్ఆర్పి గ్రూప్ ఏజెంట్ గోపాల్ సింగ్ అధ్యక్షతన ప్రమాదాలు నివారణకు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే అందరూ ఎస్ఎంపి, ఎస్ఓపిలను పాటించాలని కోరారు. రక్షణ ప్రాముఖ్యతను పెంపొందించుకొని జీరో హార్మ్ టార్గెట్‌ను సాధించాలని సూచించారు. రక్షణ పరికరాలతో కంపెనీ నియమాలను పాటిస్తూ ఉండాలని కోరారు. ఉద్యోగులు వ్యక్తిగత భద్రత ఇంటి నుంచి ప్రారంభించి, ప్రమాదాలు నివారించాలని అన్నారు. ఉద్యోగస్తులు పని స్థలాలకు హెల్మెట్ ధరించి రావడం అభినందనీయమన్నారు. ప్రతి సింగరేణి ఉద్యోగి, యాజమాన్యం, యూనియన్ నాయకులు అందరూ కలిసి కట్టుగా ప్రమాద నివారణకు పాటుపడినప్పుడే, జీరో హార్మ్ సింగరేణిగా మార్చుకోవచ్చని తెలిపారు. రక్షణే ధ్యేయంగా తెలిపే సేఫ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌ను తమ రోజు వారి విధిలో తప్పక పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గని డిప్యూటీ జనరల్ మేనేజర్ సంతోష్‌కుమార్, ఇతర అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

వృత్తి శిక్షణ పొందిన వారికి రాత పరీక్ష



నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ కాలనీలోని సీఈఆర్ క్లబ్, నస్పూర్ కాలనీలోని సేవా భవన్‌లో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో 2022- 2023 ఆర్థిక సంవత్సరంలో టైలరింగ్, మగ్గం వర్క్, జ్యూట్ బ్యాగ్ మేకింగ్, బ్యూటీషియన్ వంటి వృత్తి శిక్షణ కోర్సులలో శిక్షణ తీసుకున్న మహిళ అభ్యర్థులకు శుక్రవారం రాత పరీక్షలు నిర్వహించారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో వివిధ వృత్తి శిక్షణ కోర్సులు నేర్చుకొని పరీక్ష రాసి ఉత్తీర్ణులైన మహిళా అభ్యర్థులకు ఖాదీ గ్రామోద్యోగ్ సర్టిఫికెట్లను శ్రీరాంపూర్ ఏరియా జీఎం బి.సంజీవరెడ్డి, సేవ అధ్యక్షురాలు రాధాకుమారి అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ మహిళలు నేర్చుకున్న కోర్సులలో వారి నైపుణ్యం పరీక్షల ద్వారా తెలుస్తుందన్నారు. సేవా అధ్యక్షురాలు బి.రాధాకుమారి మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియాలో మహిళలు అధిక సంఖ్యలో వృత్తి శిక్షణ కోర్సులు నేర్చుకోవడం చాలా సంతోషకరమైన విషయమని, మహిళలు తమ కాళ్ల మీద తాము నిలబడడానికి వృత్తి శిక్షణల కోర్సులు ఉపయోగపడతాయని తెలిపారు. రాత పరీక్షలలో 252 మంది మహిళా అభ్యర్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షులు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, డీజీఎం పర్సనల్ పి అరవింద రావు, సీనియర్ పిఓపి కాంతారావు, సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ (సింగరేణి భవన్ హైదరాబాద్) శివకుమార్, ఖాదీ గ్రామోద్యోగ్ అధికారి నరేష్, సేవా సెక్రటరీ కొట్టే జ్యోతి, వృత్తి శిక్షణ కోర్సుల శిక్షకులు సునీత, తిరుమల, శారద, భవాని, రమ, రజిత, హేమలత, శైలజ, మంగ పాల్గొన్నారు.

అక్టోబర్ 18న చలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-జన్నారం

సిపిఐ-ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ఈనెల 18న నిర్వహించే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని చింతగూడ గ్రామంలో ఏఐకేఎంఎస్ జిల్లా కన్వీనర్ పురంశెట్టి బాపు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా ఈ నెల 11న మండల ఆఫీస్ ముందు ధర్నా చేస్తామన్నారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నాయన్నారు. భూకబ్జాదారులకు కొందరు అధికార పార్టీ నాయకులు సహకరిస్తున్నారని తెలిపారు. కౌలు రైతులను గుర్తించి మూడెకరాల భూమిని కేటాయించాలని, ఆదివాసీ గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిర్మించిన డబుల్ బెడ్ రూమ్‌లు వెంటనే అర్హులైన పేదలకు ఇవ్వాలని, చింతగూడెంలో 81 సర్వే నెంబర్‌లో ఇండ్లు లేని పేదలకు ఇంటి స్థలంతో పాటు గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివిధ సమస్యలపై తహసీల్దార్ కార్యాలయం ఎదుట జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి తాటికొండ రమాదేవి, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు ఉప్పులేటి సురేష్, బొమ్మినేని లక్ష్మణ్ పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడి

నవతెలంగాణ-దహెగాం

మండలంలోని మర్రిపల్లి, దేవులగూడ గ్రామాల్లో శుక్రవారం గుడుంబా స్థావరాలపై దాడి చేసి 8 మందిపై కేసు నమోదు చేసినట్టు ఎక్సైజ్ సీఐ మంగమ్మ, ఎస్సై సనత్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఎక్సైజ్, పోలీసులు కలిసి సామూహిక దాడులు చేసి మర్రిపల్లిలో 30లీటర్ల గుడుంబా, 600 లీటర్ల బెల్లం పానకం, దేవులగూడలో 10 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని 200 లీటర్లు బెల్లం పానకం ధ్వంసం చేశామని తెలిపారు. మర్రిపల్లిలో 6 గురిపై, దేవులగూడలో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఎవరైన గుడుంబాని తయారు చేసినా, విక్రయించినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మెరుపు దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై కిషన్, సిబ్బంది పాల్గొన్నారు.

స్వీప్ ఓటరు నమోదు వార్డు సభల ర్యాలీ



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశానుసారం స్వీప్ ఓటరు నమోదు ఆక్టివిటీస్‌లో భాగంగా శుక్రవారం జిల్లా బాలుర ఉన్నత పాఠశాల నుండి రామాలయం చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. 22 వార్డులో వార్డు సభలు నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ జి.వెంకటనారాయణ పట్టణ ప్రజలకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ఓటు ప్రాధాన్యత, సవరణ విషయాలపై అవగాహన కల్పించారు. ప్రజలు తమ వార్డులకు సంబంధించిన బిఎల్ఓలను సంప్రదించి ఓటు నమోదు, తొలగింపు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ జాడి శ్రీనివాస్, కో-ఆప్షన్ సభ్యులు జక్కబోయిన మంజుల, బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, ఆర్పిలు, పట్టణ ప్రజా ప్రతినిధులు, పలు సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

చెన్నూర్ కాంగ్రెస్ టికెట్ మాదిగలకే..

నవతెలంగాణ-మందమర్రి

చెన్నూర్ నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్‌ను మాదిగలకే కేటాయిస్తారని ఆ పార్టీ నాయకులు డాక్టర్ దాసారపు శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. మందమర్రి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 1,49,147 ఓటర్లు ఉండగా మాదిగ ఓటర్లు 43,145 ఉన్నారని తెలిపారు. 1960 నుండి ఒక్కసారి మాత్రమే మాదిగ కులానికి చెందిన నారాయణకు అవకాశం ఇవ్వగా గెలుపొందారని, 12సార్లు మాల, ఉపకులాలకు కేటాయించడం జరిగిందన్నారు. రాబోవు ఎన్నికలలో మంచిర్యాల జిల్లాలో రెండు ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానాలకు బెల్లంపల్లి స్థానాన్ని గడ్డం వినోద్‌కి దాదాపు ఖరారు అయినందున, చెన్నూరు మాదిగలకే కేటాయిస్తారని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో కదం శ్రవణ్, కుమార్, లింగస్వామి, నవీన్, పవన్, మధు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థిగా శ్యాంరావు దరఖాస్తు

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

సిర్పూరు నియోజకవర్గం నుండి బీజేపీ అభ్యర్థిగా లెండుగురె శ్యాంరావు శుక్రవారం దరఖాస్తు చేసుకున్నాడు. పార్టీ శ్రేణులతో కలిసి తన దరఖాస్తును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోపిడీకి గురైన సిర్పూరు నియోజకవర్గాన్ని రక్షించేందుకు, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న నియోజకవర్గాన్ని అన్నిరంగాలలో అభివృద్ధి చేసేందుకు తాను బీజేపీ నుండి పోటీ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపాడు. ఆయన వెంట బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దోని శ్రీశైలం, నాయకులు ముత్తు అశోక్‌కుమార్, మాలి సంఘం సికింద్రాబాద్ అధ్యక్షులు లెండుగురె మధూకర్ ఉన్నారు.

ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-జైపూర్

షెట్‌పల్లి గ్రామంలో గల ఆంజనేయస్వామి ఆలయంలో (ఎక్కాం) ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభించినట్లు సర్పంచ్ మేడి రవి తెలిపారు. కొంత కాలంగా కృష్ణాష్టమి మరుసటి రోజు పూజా కార్యక్రమాలు ప్రారంభించి మరుసటి రోజు ఉదయం వరకు కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భాగంగా 24 గంటల పాటు నిర్వహించే భజన కార్యక్రమాలలో గ్రామస్థులు అత్యధికులు పాల్గొనడమే కాకుండా ఆంజనేయస్వామికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పూజ కార్యక్రమాల ముగింపు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రత్యేక పూజ కార్యక్రమంలో అల్లాడి శ్రీధర్, గోపికృష్ణ, శాదల తిరుపతి, మాసిపెద్ది తిరుపతిరావుతో పాటు గ్రామస్తులు పాల్గొంటున్నారు.

జనగామ పంచాయతీ గ్రామ సభ

నవతెలంగాణ-కోటపల్లి

మండలంలోని జనగామ గ్రామ పంచాయతీలో శుక్రవారం సర్పంచ్ గట్టు లక్ష్మణ్‌గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటు హక్కు ప్రతి పౌరుడు కలిగి ఉండాలన్నారు. అనంతరం గ్రామంలో ఓటు ప్రాధాన్యత తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు గరీబ్‌ఖాన్, ఎంపీటీసీ మరిశెట్టి తిరుపతి, మాజీ సర్పంచ్ భూతం కిష్టయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, బీఎల్ఓలు సురేష్, రాజలింగు పాల్గొన్నారు.

కోనేరు వంశీని కలిసిన ఎంఆర్‌పీఎస్ నాయకులు

నవతెలంగాణ - బెజ్జూర్

మండల కేంద్రానికి వచ్చిన కోనేరు ట్రస్టు చైర్మన్ కోనేరు వంశీకృష్ణను ఎంఆర్‌పీఎస్ నూతన జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన కోంద్ర బ్రహ్మయ్య ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోనేరు ట్రస్టు చైర్మన్ కోనేరు వంశీకృష్ణ బ్రహ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన అడ్డూరి శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల ఎంఆర్‌పీఎస్ అధ్యక్షుడు పెగడపెల్లి తిరుపతి, ప్రధాన కార్యదర్శి గోలేటి శ్రీశైలం, ఎంఆర్‌పీఎస్ నాయకులు అరెపల్లి వెంకటేశ్, జిల్లా కన్వీనర్ పెగడపెల్లి వెంకటేశ్, చింతలమానేపెల్లి మండల అధ్యక్షుడు ఇప్ప మహేష్ పాల్గొన్నారు.

అతిథి లెక్చరర్ల నియామకానికి ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-హాజీపూర్

జిల్లాలోని మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల కళాశాలల్లో అతిథి లెక్చరర్లుగా పని చేయడానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని జిల్లా కన్వీనర్ సేరు శ్రీధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫిజిక్స్ (జనరల్ - 1, మహిళలు - 2), జువాలజీ(మహిళలు - 2) సబ్జెక్టులను బోధించడానికి అర్హులైన అభ్యర్థులు 11న సోమవారం గుడిపేటలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో జరిగే డెమో ఇంటర్వ్యూకి సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో హాజరు కావాలని తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పోస్టు గ్రాడ్యుయేషన్ (పీజీ), బీఈడీ పూర్తి చేసి ఉండాలని, ఎంపిక విధానం డెమో, ఇంటర్వ్యూ ఆధారంగా జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 9948989949/7993456620 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

డిగ్రీ కళాశాలల్లో అడ్మిషన్ల కోసం దరఖాస్తుల స్వీకరణ

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల్లో ఏర్పాటైన మహాత్మా జ్యోతిబాపూలే డిగ్రీ కళాశాలల్లో అడ్మిషన్ల కోసం ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్టు రీజినల్ కోఆర్డినేటర్ గోపీచంద్, మంచిర్యాల జిల్లా కన్వీనర్ సేరు శ్రీధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు సంబంధిత కళాశాలల్లో నేరుగా ప్రవేశాలు పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను కోరారు.

నేటి మైనింగ్ స్టాఫ్ ధర్నాను విజయవంతం చేయాలి

నస్పూర్ : నేడు కొత్తగూడెంలో జరిగే మైనింగ్ స్టాఫ్ ధర్నాను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ మైనింగ్ స్టాఫ్ నాయకులు వంగరి రాజేశ్వరరావు, గోపతి సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హెడ్ ఆఫీస్ ముందు ఒకరోజు నిరాహార దీక్ష చేపడుతున్నామన్నారు. అనారోగ్య కారణాల వల్ల అండర్ గ్రౌండ్ అన్‌ఫిట్ అయిన మైనింగ్, టెక్నికల్ స్టాఫ్ సర్ఫేస్‌లో, విటిసిలలో సూటబుల్ జాబ్ కల్పించాలన్నారు. రిటైర్ అయిన మైనింగ్, టెక్నికల్ ఉద్యోగులకు విటిసిలలో నియమిచడానికి జారీచేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని, ప్రమాదం జరిగినప్పుడు మైనింగ్ సిబ్బందిపై క్రమశిక్షణ పేరుతో తీసుకుంటున్న అక్రమ చర్యలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు

కాసిపేట: మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఇంగ్లీష్, ఎకనామిక్స్ సబ్జెక్టులు బోధించేందుకు అధ్యాపక పోస్టుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ అందె నాగమల్లయ్య పేర్కొన్నారు. ఎంఏ ఇంగ్లీష్, బీఈడీ, ఎంఏ ఎకనామిక్స్, బీఈడీ ఉన్న అభ్యర్థులు అర్హులని, ఈ నెల 11న మోడల్ స్కూల్లో నిర్వహించే డెమోకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు.

10న సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం సమావేశం

జైపూర్: ఈ నెల 10న సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం అత్యవసర సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఆ సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ పంతులా నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి వ్యాప్తంగా గల 11 ఏరియాల పరిధిలో పని చేస్తున్న గిరిజన ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై చర్చిస్తామన్నారు. మందమర్రి సీఈఆర్ క్లబ్‌లో జరిగే సమావేశానికి సెంట్రల్ కమిటీ సభ్యులు, ఏరియాల పరిధిలో గల అధ్యక్ష కార్యదర్శులు మాత్రమే హాజరు కావాలని తెలిపారు.

నవతెలంగాణ
నవతరం తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
శనివారం | సెప్టెంబర్ 09, 2023 | www.navatelangana.com

తపాల శాఖ ద్వారా విదేశాలకు పార్సెల్ సేవలు ప్రారంభం

నవతెలంగాణ-ఉట్నూర్

జిల్లా ప్రధాన తపాలా కార్యాలయంలో నుంచి డాక్ నిర్యాత్ కేంద్ర సర్వీస్ ద్వారా తక్కువ ఖర్చుతో విదేశాలకు సులభంగా పార్సల్స్ పంపే సేవలు ప్రారంభించామని ఆదిలాబాద్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ సుజీత్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఉట్నూర్ పరిధిలోని బ్రాంచి పోస్ట్ మాస్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుజీత్ కుమార్ మాట్లాడుతూ ఈ సర్వీసును వినియోగదారులు తమ జీఎస్టీ నెంబర్, పాన్ కార్డుతో ఎగుమతి, దిగుమతి కోడ్ రిజిస్ట్రేషన్ అయిన పిదప, తమ కరెంట్ అకౌంట్ బ్యాంక్ ఖాతాతో అనుసంధానం చేసి, డీలర్ కోడ్ తీసుకొని సంబంధిత తపాలా కార్యాలయాల్లో డీఎన్కే.సీఈపీటీ.గావ్.ఇన్ ద్వారా తమ ఇంటి, ఆఫీస్ వద్దనే విదేశాలకు పంపవచ్చన్నారు. ఎవరైన పార్సల్ బుక్ చేసిన పిదప, తపాలా శాఖ బట్వాడ సిబ్బంది ఇంటి వద్దకు వచ్చి కలెక్ట్ చేసుకుంటారని అన్నారు. ఈ సేవలు అందుబాటులోకి వచ్చినట్టు తెలిపారు. ప్రధాన తపాలా కార్యాలయంలో ఈ విదేశాల పార్సెల్ సర్వీస్ కరపత్రాలు బ్యానర్ జారీ చేశారని అన్నారు. ఈ సదావకాశాన్ని జిల్లా వాసులు, పరిసరాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎం తిరుపతి, రమేష్, బీపీఎంలు చంద్రశేఖర్, ప్రవీణ్, గోకుల్, విజయ్, సాజిద్ ఉన్నారు.

అనీమియా నివారణపై అవగాహన

నవతెలంగాణ-దిలావర్‌పూర్

మండలంలోని కంజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం అనీమియా సే ముక్త్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ డాక్టర్ దుర్గాభవాని మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు, కిషోర బాలికలకు, బాలింతలకు పౌష్టికాహారం తీసుకోవడంపై, రక్తహీనత రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రక్తహీనత రాకుండా ప్రతీ మహిళ రోజుకు 11 గ్రాములు చిరుధాన్యాలు, బెల్లంతో కూడిన పదార్థాలు ఆహారంగా తీసుకోవాలని, కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు ఆహారంగా తీసుకోవాలని తెలిపారు. నిర్మల్ జిల్లాను అనీమియా రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా ప్రత్యేకంగా వైద్యారోగ్య బృందం, మిషన్‌శక్తి, అంగన్‌వాడీ బృందాలు సమన్వయంతో ప్రత్యేక వాహనంలో ప్రతీ ఊర్లో పర్యటించి అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఎస్ కే.సరస్వతి, జి.రాజేశ్వర్, సీహెచ్ఓ రాజేశ్వర్, సూపరింటెండెంట్ ప్రసన్న కుమారి, మిషన్ శక్తి జ్యోతి, ఏఎన్ఎం సుశీల, ఆశాకార్యకర్త వరలక్ష్మి పాల్గొన్నారు.

ఆరోపణలు నిరూపించకుంటే చెప్పుతో కొడ్తా..

- ఎవరికీ అమ్ముడుపోయే వ్యక్తిని కాను : గండ్రత్ సుజాత

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఎన్నికల్లో తనను నేరుగా ఎదుర్కోలేక తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, తాను ఎవ్వరికీ అమ్ముడు పోయే వ్యక్తిని కానని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత వెంకటేశ్వర స్వామి మీద ఒట్టేసి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పార్టీ శ్రేణులతో స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే జోగు రామన్న కొందరు వ్యక్తులతో కలిసి తాను డబ్బులకు అమ్ముడుపోయే వ్యక్తినని తనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని అన్నారు. చేసిన ఆరోపణలను రుజువు చేయాలని, లేని పక్షంలో తప్పుడు ఆరోపణలు చేసిన కుక్కలను చెప్పుతో కొడతానని ఘాటుగా వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో ఓడిన, గెలిచిన ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల కోసం పని చేస్తున్నానని అన్నారు. అలాంటి ఓ మహిళను ఎదుర్కోలేక ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆమె ధ్వజమెత్తారు. తనను రాజకీయంగా ఎదుర్కోలేకనే తనపై లేనిపోని నిందలు వేస్తూ, మానసికంగా దెబ్బతీసేలా కుట్రలు పన్నుతున్నారని అన్నారు. అదేవిధంగా తాను రాజకీయాల్లోకి వచ్చి 30 సంవత్సరాలు అవుతున్న తన ఆస్తులను అమ్ముకొని రాజకీయం చేస్తున్నా తప్ప అమ్ముడుపోయే తత్వం కాదని అన్నారు. సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సంజీవ్‌రెడ్డి, సొసైటీ మాజీ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి,



కౌన్సిలర్ అంబకంటి అశోక్, ఎంపీటీసీ సుదర్శన్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చరణ్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ ఆరే పోచ్చన్న, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్ రెడ్డి, ఎన్ఎస్యూఐ జిల్లా అధ్యక్షుడు శాంతన్ రావు, ఎస్టీ సెల్ చైర్మెన్ ఆనంద్‌రావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుడిపల్లి నగేష్, మాజీ పట్టణ అధ్యక్షుడు వసీం, ఉప సర్పంచ్ మల్లయ్య, కన్య ప్రభాకర్‌రెడ్డి, రామ్‌రెడ్డి, అలాలి అశోక్, వెంకట్, సుధీర్‌రెడ్డి, రాజేశ్వర్, రసం కిస్టు, నాందేవ్ కృష్ణ, ఫైయిమ్ పాల్గొన్నారు.

ధరలు అరికట్టి ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించాలి



నవతెలంగాణ-నిర్మల్

పెరుగుతున్న ధరల అరికట్టాలని, నిరుద్యోగాన్ని నిర్మూలించి ఉపాధి అవకాశాలు కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం నూతనకుమార్, బొమ్మెన సురేష్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ సర్కార్ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు, ప్రతి ఒక్కరి అకౌంట్లో రూ.15 లక్షలు వేస్తామని, ఎన్నికల్లో హామీ ఇచ్చి తొమ్మిది సంవత్సరాలు గడిచిందన్నారు. ఉద్యోగాలు ఇవ్వకపోగా ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైయివేట్ పరం చేస్తుందని విమర్శించారు. ఇప్పటికే ఉన్న ఉద్యోగాలకు ఎసరు పెట్టిందని, కొత్త ఉద్యోగాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేలా బడ్జెట్‌లో కోత విధించిందన్నారు. కులాలు, మతలు, తెగల మధ్య ఘర్షణలు సృష్టించి రాజకీయం చేస్తుందన్నారు. పార్టీ కేంద్ర కమిటీ దేశవ్యాప్త ప్రచార ఉద్యమాన్ని నిర్వహించిందని, అందులో భాగంగా వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు డాకూర్ తిరుపతి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి డి.పోశెట్టి పాల్గొన్నారు.

- సీపీఐ(ఎం) జిల్లా కారద్యదర్శివర్గ సభ్యులు

ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్ అన్నారు. శుక్రవారం ఎన్‌హెచ్ఎంలు చేస్తున్న నిరవధిక దీక్షకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నేషనల్ హెల్త్ మిషన్ పరిధిలో యూపీహెచ్‌సీ, యూసీహెచ్‌సీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ పారామెడికల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని చాలా కాలంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చామని అన్నారు. ఎన్‌హెచ్ఎంలో సుమారు 17వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని అన్నారు. వీరిలో అత్యధికులకు రాష్ట్ర ప్రభుత్వం పీఆర్సీ ప్రకారం వేతనాలు చెల్లించడం లేదని విమర్శించారు. గతంలో జీఓ నెంబర్ 510 ద్వారా సుమారు పదివేల మంది వరకు డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, ఏఎన్ఎంలు ఇతరులకు బేసిక్ ప్రకారం వేతనం నిర్ణయించి చెల్లిస్తున్నారని అన్నారు. ఇందులో కొన్ని కేటగిరీలకు పర్మినెంట్ ఎంప్లాయిస్ బేసిక్ కన్నా తక్కువ చెల్లిస్తున్నారని అన్నారు. మిగిలిన సుమారు 7వేల మందికి కనీసం బేసిక్ కాకుండా అతి తక్కువ వేతనం చెల్లిస్తున్నారని విమర్శించారు. వీరందరికీ కనీస వేతనం డీఏ, హెచ్ఆర్ఏ ఇతర అలవెన్స్‌లు నిర్ణయించి అమలు చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారము సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని అన్నారు. 510 జీఓ అమలు చేసి కేటగిరి వారిగా బేసిక్ డీఏ, శాలరీ నిర్ణయించాలన్నారు. ఎన్‌హెచ్ఎం ఉద్యోగులకు హెచ్ఆర్ పాలసీని రూపొందించాలన్నారు. మెడికల్, యాక్సిడెంట్, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు డాకూరు తిరుపతి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి డి.పోశెటి, ఎన్‌హెచ్ఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ, సభ్యులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

లక్ష్మణచాంద : వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీడీఓ శేఖర్ అన్నారు. శుక్రవారం మండలంలోని పొట్టపెల్లి(కె) గ్రామంలో ఎంపీడీఓ శేఖర్, ఎంపీఓ నసీరుద్దీన్ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణ, డ్రై డే నిర్వహణ గురించి ఇంటింటికి తిరిగి పరిశీలించారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ నిల్వ నీటిని తొలగిస్తూ, అవగాహన కల్పించారు. నీరు నిల్వ ఉండటంతో జరిగే అనర్థాల గురించి వివరించారు. డెంగీ దోమలు నివారణ గురించి తెలిపారు. పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. మండల కేంద్రంలో పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించి, సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉల్వజీ హైమావతి రాజు, ఎంపీఓ నసీరుద్దీన్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఆశా సిబ్బంది జడ్డి సుమలత, అంగన్‌వాడీ సిబ్బంది సునీత, వీఓఏ మమత, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

దశాబ్ది సంపద వనాలను సందర్శించిన అదనపు కలెక్టర్

కడెం : మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన దశాబ్ది సంపద వనాలను శుక్రవారం అదనపు జిల్లా కలెక్టర్ కిషోర్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దశాబ్ది సంపద వనంలో మొక్కలు చాలా బాగా పెంచుతున్నారని అధికారులను అభినందించారు. సంపద వనంలో మొక్కకి మొక్కకి మధ్య ఖాళీ స్థలం ఎక్కువ ఉన్న చోట ఆ ఖాళీ స్థలంలో నూతన మొక్కలను నాటాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఉపేందర్, కడెం సర్పంచ్ కొండాపురం అనూష లక్ష్మణ్, ఏపీఓ జయదేవ్, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ధరణిలో తప్పులు.. రైతుకు ఇబ్బందులు

కడెం : మండలంలోని చిన్నబెల్లాల్ గ్రామానికి చెందిన రెంటం లచ్చన్నకు సంబంధించిన 640/ఆ, 648 రెండు సర్వే నంబర్లకు చెందిన పట్టాలో తప్పులు రావడంతో సుమారు ఐదెకరాల వరకు లావుని పట్టగా ధరణిలో తప్పుగా రావడంతో ఎలాంటి రుణం పొందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నానని తెలియజేశారు. గత సంవత్సర కాలంగా ముగ్గురు తహసీల్దారులు మారిన తన సమస్య పరిష్కారం కావడం లేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి, సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

సహజసిద్ధ కూరగాయలు సాగు చేయాలి

లక్ష్మణచాంద : సహజ సిద్ధ కూరగాలయలు సాగు చేయాలని జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్, ఎంపీడీఓ అన్నారు. శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలకు కూరగాయల విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహజ సిద్ధంగా కూరగాయలు పండించే పద్ధతి అవలంభించి, చిన్నారులకు ఆరోగ్యంతో కూడిన రుచికరమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఎంపీఓ నసీరుద్దీన్, ఏపీఎం వాణిశ్రీ, సీసీ, పంచాయతీ కార్యదర్శులు, వీఓఏ సంఘ సభ్యులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

రేపు చాకలి ఐలమ్మ వర్ధంతి

ఆదిలాబాద్‌టౌన్ : తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమకారిణి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం పట్ల రజక సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈనెల 10న జిల్లా కేంద్రంలో నిర్వహించే వర్ధంతి కార్యక్రమానికి రజకులతో పాటు బీసీ కులాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్కాల దత్తు కోరారు.

రేపు పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష ఎన్నికలు

ఆదిలాబాద్‌టౌన్ : పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష ఎన్నికకు రాష్ట్ర నాయకత్వం ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసింది. జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన కొమ్ము కృష్ణ కుమార్ వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేయగా ఎన్నిక అనివార్యమైంది. దీంతో 2023-24 సంవత్సరానికి గాను ఈ పదవికి ఎన్నికలను ఈ నెల 10న ఉదయం 10గంటలకు జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా అధ్యక్ష పదవి కోసం సంఘ బాధ్యులు తీవ్రంగా పోటీ పడుతున్నారు.

రామాలయ నిర్మాణానికి భూమిపూజ

జన్నారం : మందపల్లి(రేండ్లగూడ) గ్రామంలో రామాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే రేఖానాయక్ శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గ్రామాభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. రామాలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం సతీష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

ఆదిలాబాద్‌టౌన్ : వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గోపాలకృష్ణ మఠంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కిసాన్ గణేష్ మిత్రమండలి ఆధ్వర్యంలో ప్రచురించిన కర్రగణపతి నవరాత్రి వేడుకల వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రతి ఏటలాగే నిర్వహించుకోవాలని కోరారు. తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో గణపతి ఉత్సవాలు నిర్వహించుకుంటున్నామని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరు విజయాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మెట్టు ప్రహ్లాద్, హిందూ సమాజ్ ఉత్సవ సమితి అధ్యక్షుడు హనుమాండ్లు, భాస్కర్ గౌడ్, గొల్ల నారాయణ, కృష్ణ ఉష్లాంచ్‌వార్, కోరెడ్డి, హిందూ సంఘాల నాయకులు, కిసాన్ గణేష్ మండల్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ ఆలయ శిఖర స్థాపన

నవతెలంగాణ-బాసర

మండల కేంద్రంలోని గాదే హనుమాన్ కాలనీలో శుక్రవారం గాదె హనుమాన్ ఆలయ శిఖర స్థాపన కన్నుల పండువగా జరిగింది. ఉదయం నుంచి పండితుల వేదమంత్రాలతో ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. శిఖర, కలశానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం శిఖర స్థాపన చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానాన్ని నిర్వహించారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాంల అందజేత

నవతెలంగాణ-దిలావర్‌పూర్

మండలంలోని గుండంపల్లి గ్రామంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం జెడ్పీటీసీ తక్కల రమణరెడ్డి స్పోర్ట్స్ యూనిఫాంలను అందజేసి ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, (ఎంఈఓ) కస్తూరీ శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు మండలస్థాయి, జిల్లాస్థాయి ఆటల్లో పాల్గొనడానికి ఎంతో ఉత్సాహంతో ముందుకు వస్తారనే ఉద్దేశంతో గతంలో జెడ్పీటీసీని స్పోర్ట్స్ యూనిఫాంలు అందించాలని కోరగా కాదనకుండా తన సొంత ఖర్చులతో యూనిఫాంలను అందించారని, ఆయన పాఠశాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పత్రికా ప్రకటన

ఇందు మూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్స్ అయిన 1) శ్రీ అలుగువెల్లి వెంకట్ రెడ్డి, తండ్రి: నారాయణ రెడ్డి, వయస్సు: 58సం.రాలు, వృత్తి:వ్యాపారం, నివాసం: ఎన్టీపీసీ, రామగుండం మండలం, పెద్దపల్లి జిల్లా మరియు 1) శ్రీ బొల్లం రవిందర్ గౌడ్, తండ్రి: రామ్ చందర్ గౌడ్, వయస్సు: 52సం.రాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: అన్నపూర్ణ కాలనీ, ఎన్టీపీసీ, రామగుండం మండలం, పెద్దపల్లి జిల్లా, గారలు శ్రీ అహ్మద్ పాషా, తండ్రి: అబ్దుల్ రహమాన్ సాహెబ్, వయస్సు: 70సం.రాలు, నివాసం: హైదరాబాద్ గారి వద్ద నుండి మంచిర్యాల జిల్లా, మంచిర్యాల టౌన్, మార్కెట్ రోడ్, వైభవం కాంప్లెక్స్ లొకాలిటీలోని సర్వే నెం. 87 నందు విస్తీర్ణము 672.0చ.గ.లు గల ఖాళీ స్థలము ను తేది: 01.09.2023 రోజున వారితో విక్రయ ఒప్పంద పత్రము ను వ్రాయించుకొని వున్నారు. ఇట్టి భూమిని కొనుగోలు చేసి, కొంద రు అన్యాక్రాంతము చేయుటకు ప్రయత్నాలు చేయుచున్నారని, నా క్లయింట్లకు యితరుల ద్వారా తెలిసినది. ఇట్టి భూమిపై ఇట్టి కొనుగోలు విషయంలో ఏమైనా అభ్యంతరాలు వున్నచో ఆధారలతో సహా ఈ తేదీ నుండి 7 రోజుల లోపు మా ఆఫీసులో సంప్రదించ గలరని మనవి. తరువాత వచ్చిన అభ్యంతరాలు చెల్లనేరవు.

ఎమ్.డి. సలీమ్ బేగ్
న్యాయవాది & నోటరి.
మార్కండేయకాలనీ, గోదావరిఖని - 505209.
సెల్ :9701583350

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, AT: KARIMNAGAR
A.R.B.NO: 06/2023

SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED,
Represented by its Foremen,
Karimnagar-II Branch,
.....Disputant

AND

Imtiyaz Khan & Others
....Opponents

OP.No: 03. Saddam Hussain, S/o. Sadiq Hussain, Age; 32 Years, Occu; Forest Range Officer, Employee ID: 1350225, O/o. Forest Divisional Officer, Kaghaznagar, R/o: H.No. 1-6-417, Irfan Nagar colony, Kagaznagar.
OP.No: 04. Mohd. Muzafferuddin, S/o. Basheeruddin, Age: 54 Years, Occu; Secondary Grade Teacher, O/o. MPUPS Akbar Nagar, Mdl; Anthargaon. Dist. Peddapalli, R/o: H.No. 3-3-6, Sawaran street, Karimanagar.

TO.
Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is posted on : **26 SEP 2023** for your appearance. On that day you have you appear in person at 11.00A.M. Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits
Karimnagar.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆదిలాబాద్‌టౌన్ : ఆదిలాబాద్ పట్టణంలో శనివారం 33 కేవీ సబ్‌స్టేషన్ నిర్వహణ, విద్యుత్ స్తంభం పనుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10: 00 నుంచి సాయంత్రం 05: 00 వరకు పట్టణంలోని రిమ్స్, కైలాస్ నగర్, ఖానాపూర్, దస్నాపూర్ సబ్ స్టేషన్‌లలోని కాలనీలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

లక్ష్మణచాంద : మండల కేంద్రంలోని 33 కేవీ సబ్ స్టేషన్, వద్యాల సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతు పనులు జరుగుతున్న దృష్ట్యా శనివారం ఉదయం 8:30 గంటల నుంచి 2 గంటల వరకు వద్యాల్, కనకపూర్, రాచపూర్, పార్పెల్లి, ధర్మారం గ్రామాల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ ఏఈ మహేష్ తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

కాసిపేట : మండలంలోని కొండాపూర్ 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌తో పాటు ఫీడర్ మరమ్మత్తుల కారణంగా శనివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ స్వర్ణలత తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

రేపు బౌద్ధ మహాసభ కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-ఆసిఫాబాద్

బౌద్ధ మహాసభ జిల్లా నూతన కార్యవర్గ కమిటీ ఎన్నికలను ఆదివారం నిర్వహించడం జరుగుతుందని బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహల్కార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు లుంబిని దీక్ష భూమిలో జరిగే ఎన్నికకు ముఖ్య అతిథులుగా ఉత్తర తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రజ్ఞా కుమార్, ఉపాధ్యక్షులు నారాయణ హాజరుకానున్నారని, జిల్లాలోని బౌద్ధులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

సమాజంలో మార్పు ఉపాధ్యాయులతో సాధ్యం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

సమాజంలో మార్పు ఉపాధ్యాయులతోనే సాధ్యమవుతుందని జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మల్లికార్జున్‌తో కలిసి రాష్ట్రస్థాయి, మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మార్పు ఉపాధ్యాయులతో సాధ్యమవుతుందని, విద్యార్థుల్లో మార్పులు తీసుకువచ్చి వైజ్ఞానికంగా అభివృద్ధి చెందే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర, మండల స్థాయిలో 15 మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలీ బీన్ అహ్మద్, ఎంపీఓ ప్రసాద్, ఎంఈఓ మణికుమార్, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

చిరునామా మార్పుకు కలెక్టర్ దరఖాస్తు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అక్టోబర్ 01, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని పట్టణ తహసీల్దార్ కార్యాలయంలో తన, తన కుటుంబ సభ్యుల చిరునామా మార్పు కొరకు ఫారం-8ను తహసీల్దార్ శ్రీనివాస్‌కు కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఉన్న తన ఓటు హక్కును ఆదిలాబాద్‌లోని 261వ నెంబర్ పోలింగ్ కేంద్రంలో చిరునామా మార్పునకు తహసీల్దార్‌కు అందజేయడం జరిగిందని తెలిపారు. ఓటరు కార్డు ఉండి జాబితాలో పేరు లేని వారు, మరణించిన వారి పేరు తొలగింపు, చిరునామా మార్పు, అలాగే అక్టోబర్ 01, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఈ నెల 19లోగా సంబంధిత ఫారాలను జతపరిచి పోలింగ్ కేంద్రాలు, తహసీల్దార్ల కార్యాలయాలలో అందజేయాలని కోరారు. జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిగా రమేష్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారిగా రాథోడ్ రమేష్ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌ను రాథోడ్ రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆదిలాబాద్ ఆర్డీఓగా పని చేసిన రాథోడ్ రమేష్ ఇటీవల బదిలీ అయ్యారు. తాజాగా మళ్లీ జిల్లా మైనార్టీ శాఖ అధికారిగా తిరికి జిల్లాకు వచ్చారు.

కేటీఆర్‌ను కలిసిన అనిల్ జాదవ్

నవతెలంగాణ-నేరడిగొండ

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం ప్రగతి భవన్‌లో అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకుని వచ్చినందుకు పుష్పగుచ్ఛం అందించారు. అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత తొలిసారిగా కేటీఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

ఎల్లూరులో వైద్యశిబిరం

నవతెలంగాణ - పెంచికల్‌పేట్

మండలంలోని ఎల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని కోయచిచ్చాల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురి రక్త నమూనాలు సేకరించి మందులను అందజేశారు. కార్యక్రమంలో ఎల్లూరు ఎంఎల్‌హెచ్‌పీ మాధురి, హెల్త్ అసిస్టెంట్ ధర్మారావు, ఆశావర్కర్లు పద్మ, సంగీత పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-సిరికొండ

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిట్ట బొంగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు ప్రతాప్ నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొండాపూర్ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులను, గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈగలు, దోమలు దరి చేరకుండా చూసుకోవాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది విజయ్ కుమార్, సుశీల పాల్గొన్నారు.

కొండ చిలువ కలకలం

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని సూర్యపేట్ గ్రామంలో కొండచిలువ కలకలం సృష్టించింది. సావిత్ర బాయి అనే గిరిజన మహిళ ఇంట్లోకి గురువారం రాత్రి ప్రవేశించి నాటు కోడిని మింగేసింది. పిల్లి ఉందేమోనని చూసేసరికి కొండచిలువ కనిపించడంతో భయాందోళనకు గురయ్యారు. కేకలు వేయడంతో గ్రామస్తులంతా కలిసి దాన్ని కొట్టి చంపారు. దీంతో ఊపిరి పీల్చుకున్నారు.

NOTICE
IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (I Additional DISTRICT JUDGE) AT ADILABAD.
I.A.No. 296 /2023
in
I.A.No. 74 / 2023
In
1.A.No. 222 /2023
in
O.P.No. 456 of 2006

Between;-
Kemsetty Chandrakanth
... Petitioner
And
Md.Afzaluddin and another
......Resspondents.

To
Habeebunnisa
W/o.Md.Afzaluddin, Age;45 years, Occ; House-hold, R/o.H.No.2-46, Near Chinna masjid, SC Wada, R/o. Kubeer, Dt; Nirmal.
Proposedparty/ L.R. of Respondent No.1

Please take notice, that the above said petitioner had filed MVOP against your husband for compensation. The petitioner had filed a petition to bring you on record as LR of Md.Afzaluddin. The above petition is posted for your appearance on 03-10-2023 at 10-30 A.M. before the above said Hon'ble court. You are hereby informed to appear in person or through Advocate on the above said date, If you fail to appear on the said date, the case will be heard and decided exparte.

Date; 06-9-2023
Adilabad.
// By order of the Court//
Counsel for the Petitioner;
Goli Thirupathi
Advocate,
7-1-8/62/7, Bukthapur,
Adilabad. 9346358315

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT: MANCHERIAL
E.P. No: 80 OF 2023
IN
O.S. No: 54 OF 2021

Between:
Boiri Hari Krishna, S/o Lingaiah, Aged: 37 Yrs Occ: Business, R/o H.No. 27-111, Hamaliwada, Mancherial, Dist: Mancherial.
.....Decree Hlder
//AND//
Ghanapuram Vaikuntam, S/o Laxminarayana, Age: 50 Yrs, Occ: Business, R/o H.No: 26-327, Church Compound, Hamaliwada, Mancherial, Dist: Mancherial-504208
.....Judgment Debtor

Whereas above Petitioner filed Execution Petition against you and the said Petition is posted on 12-09-2023 for your appearance.

Therefore you are directed to be present either in person or through advocate at above 10:30 am on 12-09-2023 before the said court answering the claim. Failing which the matter will be heard and determined in your absence.

"By Order of the court"
Sd/-
K. MURALI KRISHNA
ADVOCATE
MANCHERIAL
CELL No: 8801809707
E.N. No: TS/1986/2004

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT : ADILABAD
ARB.NO. 203 of 2023

Between:
KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., MANCHERIAL -Branch ... Disputant
AND
Mr.Rapelli Bhaskar & Others
....Opponents
1. Mr.Rapelli Bhaskar, S/o.Mallesh, Aged About: 44 Years, Occ:Private Employee, R/O. H.No: 3-80/1, Theegalpahad, C C C Naspur, Mancherial.
4. Ms.Rapelli Rajani, W/o.Bhaskar, Aged About 41 Years, Occ:Private Employee, R/O.H.No: 3-80/1, Theegalpahad, Naspur, Mancherial.

Take notice that the above dispute is filed against you and others for recovery of amount. This notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on. 23-09-2023 at 11:00 A.M. For your appearance on that day you have to appear in person before the Deputy Registrar of Chits referred above. Other wise the case will be decided ex-parte.

//BY ORDER OF THIS OFFICE//
sd/- DEPUTY REGISTRAR OFCHITS/ARBITRATOR ADILABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT: ADILABAD
ARB.NO. 204 of 2023

Between:
KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., MANCHERIAL -Branch
... Disputant
AND
Mr. Janagama Venumadhav & Others ....Opponents
5. Mr.Janagama Anjaiah, S/O. Pullaiah, Aged About 39 Years, Occ: Auto Driver, R/O. H.No: 3-64/A, Rachapally, Dharmaram, Karimnagar.

Take notice that the above dispute is filed against you and others for recovery of amount. This notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on. 23-09-2023 at 11:00 A.M. For your appearance on that day you have to appear in person before the Deputy Registrar of Chits referred above. Other wise the case will be decided ex-parte.

//BY ORDER OF THIS OFFICE//
sd/- DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR ADILABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT : ADILABAD
ARB.NO. 205 of 2023

Between:
KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., MANCHERIAL Branch ...Disputant
AND
Mr. Bollam Thirupathi & Others
....Opponents
4. Mr. Ponaganti Sarangam, S/O. Mogilaiah, Aged About 40 Years, Occ: Business, R/O.H.No. 16-2-78, Mothukulagudem, Jammikunta, Karimnagar.
6. Mr.Gannu Srinivas, S/O.Venkata Narsaiah, Aged About 47 Years, Occ: Business, R/O.H.No. 1-2-9, Main Road Opp: Andhra Bank, Jammikunta, Karimnagar.

Take notice that the above dispute is filed against you and others for recovery of amount. This notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on. 23-09-2023 at 11:00 A.M. For your appearance on that day you have to appear in person before the Deputy Registrar of Chits referred above. Other wise the case will be decided ex-parte.

//BY ORDER OF THIS OFFICE//
sd/- DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR ADILABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT: ADILABAD
ARB.NO. 206 of 2023

Between:
KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., MANCHERIAL -Branch ...Disputant
AND
Mr.Deva Raji Reddy & Others
.....Opponents
2. Mr.Kummari Daveed, S/O. Saraiah, Aged About 41 Years, Occ:General Mazdoor, O/O. S.C.C.L Srirampur Area, R/O.H.No: 67-262/2, 2nd Zone, Mandamarri, Mancherial.
3. Mr.Bomma Ravinder Reddy, S/O.Ram Reddy, Aged About 49 Years, Occ:General Mazdoor, O/O.S.C.C.L Srirampur Area, R/O.H.No: 9-108, Ccc, Nasapur, Mancherial.

Take notice that the above dispute is filed against you and others for recovery of amount. This notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on. 23-09-2023 at 11:00 A.M. For your appearance on that day you have to appear in person before the Deputy Registrar of Chits referred above. Other wise the case will be decided ex-parte.

//BY ORDER OF THIS OFFICE//
sd/- DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR ADILABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT: ADILABAD
ARB.NO. 207 of 2023

Between:
KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., MANCHERIAL -Branch
... Disputant
AND
Mr.Juvvi Chendramouli & Others
....Opponents
2. Mr.Vanjari Devender, S/O.Venkaty, Aged About 50 Years, Occ:Support Man, O/O. KTK-8 Incline, R/O.Q.No: 828, Krishna Colony, Bhupalpalli, Jaya Shankar Bhupalpalli.
3. Mr. Anjari Nagaraju, S/O. Mallaiah, Aged About 48 Years, Occ: General Mazdoor, O/O. Ktk-1 Incline, R/O. H.No::12-94, Subhash Colony, Jaya Shankar Bhupalpelli.

Take notice that the above dispute is filed against you and others for recovery of amount. This notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on. 23-09-2023 at 11:00 A.M. For your appearance on that day you have to appear in person before the Deputy Registrar of Chits referred above. Other wise the case will be decided ex-parte.

//By order of This Office//
sd/- DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR ADILABAD